
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగనన్న పాలనలో.. బాదుడే.. బాదుడు



● వైసీపీ పాలనలో భారీగా విద్యుత్ చార్జీల భారం ● బిల్లు ముట్టుకుంటే షాకే.. ● భయంతో హడలిపోతున్న ప్రజలు

జగనన్నా..
నువ్వు గత ఎన్నికల్లో చెప్పిన మాటలు... ఇచ్చిన హామీలు చూసి మురిసిపోతిమి.. అన్న వస్తే మన కష్టాలన్నీ తీరిపోతాయని గంపెడాశ పెట్టుకున్నాం.. మా ఓట్లన్నీ గంపగుత్తగా వేసి మంచి మెజార్టీతో గెలిపించాం... ముఖ్యమంత్రిని చేశాం.. ఇక అన్న వచ్చాడు.. కష్టాలన్నీ ఇట్టే తీరిపోతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. ఐదేళ్ల పొడువునా ఎదురు చూశాం. మా కష్టాలు తీర్చకపోగా.. కొత్త కష్టాలు తెచ్చి పెడితివి... అన్ని చార్జీలు పెంచి మా నెత్తిన మోయలేని భారం వేశావ్. నిన్ను నమ్మి నిండా మునిగిపోతిమి కదన్నా.. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ కల్లబొల్లి మాటలు చెబుతున్నావు.. నీకు ఓటెలా వేయాలి జగనన్నా అంటూ ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.

(కడప - ఆంధ్రజ్యోతి): 'ప్రతి అక్కకు అవ్వకు అన్నకు తాతకు చెప్పండి.. అన్న వస్తున్నాడని.. దేవుని దయ వల్ల మన ప్రభుత్వం వస్తే అంతా మంచి జరుగుతుందని.. బస్ చార్జీలు, కరెంటు చార్జీలు ఏవీ పెంచను" పాదయాత్ర పొడవునా జరిగిన బహిరంగ రోడ్ షోలో జగన్ పదే పదే చెప్పిన మాటలు.

అయితే జగన్ చెప్పింది జనానికి అప్పట్లో అర్థం కాలేదు. ఇప్పుడు అర్థమైంది. ఓహో ఆ రోజు చెప్పింది అన్న వస్తున్నాడని చెప్పండి, కరెంటు తీగ ముట్టుకుంటే కాదు.. కరెంటు బిల్లు పట్టుకుంటేనే షాక్ కొడుతుందని.. 200, 300 వచ్చే కరెంటు బిల్లు రూ.600కు పైగా డబుల్ వస్తుందని చెప్పినట్లని ఇప్పుడు జనాలకు అర్థమవుతోంది.

చంద్రబాబు సీఎం అయ్యేసరికి కరెంటు సరఫరా అస్తవ్యస్తంగా ఉండేది. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. అది స్ట్రెయిట్ చేసి చార్జీల భారం లేకుండా చేశారు. అయితే జగన్ సీఎం అయిన తరువాత రకరకాల పేర్లతో జనంపై భారీగా భారం వేశారు. జగనన్న పుణ్యమా అని కరెంటు పట్టుకుంటే షాక్ ఏమో కానీ బిల్లులు చూస్తేనే షాక్ కొడుతుంది. బిల్లులు పెంచనని బిల్డప్ ఇచ్చిన జగన్ ఆ తరువాత బిల్డప్ ఇచ్చారు. ఒకప్పుడు వినియోగించిన కరెంటు యూనిట్లకే లెక్క కట్టాల్సి ఉంది. అయితే ఇప్పుడు ట్రూఅప్ చార్జీలు, సర్‌చార్జి, కస్టమర్‌చార్జి, విద్యుత్ సుంకం, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, ఎఫ్ఎఫ్‌పీఏ ఇలా చార్జీలన్నీ జనంపై మోపారు. అదనపు లోడు భారం కూడా వేసి వినియోగదారుల మీద భారం మోపారు. దీంతో ప్రతి నెలా కరెంటు బిల్లులు బాదుడే బాదుడు అన్నట్లుగా తయారైంది. బటన్ నొక్కుతున్నాం.. ఎంత చార్జీల భారం మోపినా జనం పట్టించుకోరనే భావనలో జగన్ శిబిరం ఉన్నట్లుంది. అందుకే ఎడాపెడా విద్యుత్‌చార్జీలు పెంచేస్తున్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో కోట్లాది రూపాయల విద్యుత్ బిల్లులభారం జనంపై వేశారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్‌లో అన్ని రకాల విద్యుత్ కనెక్షన్లు 10,00,378 ఉన్నాయి. ఈ నెల కరెంటు బిల్లు 104.09 కోట్లు ఉంది.

కరెంటు చార్జీల పెంపు ఇలా...

సం//	నెల	విద్యుత్ కనెక్షన్లు	కరెంటు బిల్లులు
2019	ఏప్రిల్	88,5703	57.03 కోట్లు
2020	ఏప్రిల్	90,5745	44.56 కోట్లు
2021	ఏప్రిల్	93,6478	58.99 కోట్లు
2022	ఏప్రిల్	96,2949	64.84 కోట్లు
2023	ఏప్రిల్	98,5797	74.45 కోట్లు
2024	ఏప్రిల్	10,00,378	104.09 కోట్లు

అంటే జగన్ సీఎం అయిన తరువాత ఎంత మేర కరెంటు బిల్లులు పెరిగాయో అర్థమవుతుంది. ఇది ఆ ఏడాదిలో ఒక్కనెల భారం మాత్రమే. మిగతా సర్‌చార్జీలు, ట్రూ అప్ చార్జీలు ఇవన్నీ ప్రతి నెలా జమ అవుతూ వస్తూ జనం జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఈ వేసవి చాలా హాట్ గురూ అన్నట్లుగా.. ఎండలు మండిపోతున్నాయి. ఒక పక్క ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అయితే ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం ఫ్యాను, కూలర్, ఏసీ వేసుకోవాలంటేనే కరెంటు బిల్లులకు హడలిపోతున్న పరిస్థితి.

ఇదేం బాదుడు బాబోయ్

చంద్రబాబు హయాంలో కరెంటుచార్జీల భారం జనంపై ఉండేది కాదు. అయితే జగన్ సీఎం అయిన తరువాత క్రమం తప్పకుండా కరెంటు చార్జీల భారం జనంపై వేసి బాదేస్తున్నారు. గతంలో కరెంటు బిల్లులు రూ.200 నుంచి 300 వస్తే.. ఇప్పుడు రూ.600 నుంచి 800 వస్తుంది. రూ.500 వచ్చే వారికి జగన్ పాలనలో రూ.1600, 1800, 2వేల దాకా వస్తోంది. 2018 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో విద్యుత్ కనెక్షన్లు, ఆ నెల కరెంటు బిల్లులు చూస్తే ఏడాదికేడాది ప్రజలపై బిల్లుల భారం ఎంత మేర పెరిగింది తెలుస్తుంది.

జనంపై బాదుడు ఇలా..

యూనిట్లు వినియోగం	32[illegible]
బిల్లు	రూ.1927
ఫిక్స్‌డ్ చార్జీలు	రూ.10
కస్టమర్ చార్జీలు	రూ.55
ఎలక్ట్రిసిటీ డ్యూటీ	రూ.19.76
2022 మార్చి ఇందన సర్దుబాటు చార్జీలు	రూ.180.99
2024 ఇందన సర్దుబాటు చార్జీలు	రూ.79.20
ట్రూఅప్ చార్జీలు	రూ.40.28
సర్ చార్జీ	రూ.25

కడప నగరం అశోక్‌నగర్‌కు చెందిన చంద్రకళారెడ్డి మధ్య తరగతి కుటుంబానికి చెందిన మహిళ. ఈమె భర్త ప్రైవేట్ ఉద్యోగి. అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇంట్లో ఒక ఫ్యాన్, టీవీ, ఫ్రిడ్జ్‌తో పాటు ఐదు బల్బులు ఉన్నాయి. ఇవన్నీ ఏడేళ్లగా ఉన్నాయి. అప్పట్లో కరెంట్ బిల్లు రూ.300 వచ్చేది. అయితే ఇప్పుడు గత ఆరు నెలల నుంచి రూ 1100 దాటింది. ఇలాగే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనం నెత్తిన చార్జీల భారం మోపుతున్నారు.



కరెంటు బిల్లు భారంగా మారింది..

జనవరి, ఫిబ్రవరిలో గతంలో కరెంటు బిల్లు రూ.300 వచ్చేది. అయితే ఈ సారి ఏకంగా రూ.575 వచ్చింది. గతంలో మాదిరిగానే విద్యుత్ వాడాం. మరి ఈ సారి 300 ఎక్కువ పెరిగింది. కరెంటు కోత ఉన్నప్పటికీ కూడా బిల్లులు మాత్రం ఇంత పెరగడం చూస్తే భయం వేస్తుంది.

- మహ్మద్ రఫి, బద్వేలు

రూ.700 బిల్లు వచ్చింది..



గతంలో కరెంటు బిల్లు రూ.300 వచ్చేది. అయితే ఇప్పుడు రూ.700 దాటింది. ఒక్కసారిగా కరెంటు బిల్లు సగం పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా కరెంటు చార్జీలు పెంచారు. ఇలాగైతే పేద మధ్య తరగతి ప్రజల జీవితం దుర్భరంగా మారుతుంది.

- కొత్తమద్ది రామయ్య, గాండ్లవీధి, బద్వేలు

నలువైపులా పోలీసు నిఘా



● ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు
● రూ.50వేలు దాటితే నగదు సీజ్
● ఆధారాలు చూపకపోతే కేసులు
● నామినేషన్ల అనంతరం ముమ్మరం కానున్న తనిఖీలు

కడప(క్రైం), ఏప్రిల్ 19: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో పోలీసులు జిల్లా నలుమూలల గట్టి నిఘా ఉంచారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు, బంగారు, వెండి, తీసుకెళుతున్నా... అక్రమంగా మద్యం తరలిస్తున్నా సీజ్ చేసి ఎన్నికల అధికారులకు అప్పగిస్తున్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుకాకముందే ప్రతి రోజు వాహన తనిఖీలు చేపట్టారు. ఏదైనా నగదు, బంగారు దొరికినా సీజ్ చేశారు. కొంత మంది వ్యాపారులు ఎన్నికల కోడ్‌కు ముందు నగదును సీజ్ చేయకూడదంటూ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ తనిఖీలు మాత్రం ఆగలేదు. గత నెల ఓ వ్యక్తి స్కూటిలో రూ.30 లక్షలు తీసుకెళుతుండగా పోలీసులు తనిఖీలో పట్టుకుని.. ఐటి శాఖకు అప్పగించారు. అలాగే ఇటీవల ఇనుము కొనుగోలు చేసేందుకు రూ.5లక్షలు స్కూటర్‌లో పెట్టుకొని వెళుతుండగా పోలీసులు సీజ్ చేశారు. ఇలా ఈ ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు రూ.12కోట్ల 49 లక్షలు నగదు, 17904 కేజీల బంగారు, 41,926 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు నామినేషన్ వేసి ప్రచారాలు మొదలు పెడితే తనిఖీలు కూడా మరింత ముమ్మరం చేయనున్నారు.

రూ.50 వేలు మించి తీసుకెళితే ఆధారాలు ఉండాల్సిందే....

ఎవరైనా రూ.50వేలకు మించి తీసుకెళితే.. ఆ నగదుకు సంబంధించి పోలీసు అధికారులకు చూపించాల్సి వస్తుంది. ఎన్నికల కోడ్ అములులో ఉండడంతో అధికారులు మాత్రం రూ.50వేలు వరకు తీసుకెళ్లవచ్చు అని.. అంతకు మించి ఉంటే ఎన్నికల విభాగంలోని రెవెన్యూ, పోలీసు అధికారులు పరిశీలిస్తారు. లక్ష యాభైవేలు నుంచి పది లక్షల లోపుఉంటే ఆ నగదును సీజ్‌చేసి కడప ఆర్డీవోకు అప్పగిస్తారు. నగదుకు సంబంధించి ఎన్నికల అధికారులకు ఆధారులు చూపిస్తే వారం రోజుల్లో అప్పగిస్తారు. ఒకవేళ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఇవ్వకపోతే వారిపై కేసు కూడా నమోదు చేస్తారు. రూ.10 లక్షల నుంచి ఆపై ఎక్కువ ఉంటే ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగిస్తారు. నగదు మాత్రమే కాదు బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు కుక్కర్లు, క్రికెట్ కిట్‌లు వంటి బహుమతులు అయితే వాటి విలువ పది వేలకు మించి ఉంటే సీజ్ చేసే అవకాశం ఉంటుంది.



జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు

ఎన్నికల కోడ్ అములులో ఉన్న నేపథ్యంతో జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కడప జిల్లాలోని వాహనాలే కాకుండా ఇతర జిల్లాల నుంచి వచ్చే వాహనాలను సైతం తనిఖీలు చేస్తారు. ఎన్నికల దృష్ట్యా నగదు, మద్యం, బంగారు, వెండి నగలలతో పాటు ఇతర వస్తులపై నిఘా పెడతారు. పోలింగ్ పూర్తి అయ్యేవరకు తనిఖీలు నిర్వహించడంతో పాటు వాటిని వీడియో రికార్డు చేస్తారు.

ప్రత్యేక బృందాలు..

పోలీసులతో పాటు వివిధ శాఖ ఉద్యోగులతో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ స్క్వాడ్ అనుమానాస్పందంగా ఉన్న వ్యక్తులను, వాహనాలను తనిఖీలు చేసి వారి వద్ద ఏదైనా నగదు ఉంటే సంబంధిత అధికారులకు అప్పగిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 12.49 కోట్ల నగదు, 17,904 కేజీల బంగారు, 41,926 కేజీల వెండిని సీజ్ చేయడంతో పాటు 255 కేసులు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ పూర్తి అయ్యేవరకు ఈ తనిఖీలు కొనసాగుతాయని అధికారులు చెబుతున్నారు.

కడప కాంగ్రెస్ బరిలో అఫ్జల్‌ఖాన్!



● వైసీపీ ఓట్లకు గండి
● ఓపక్క కూటమి అభ్యర్థి మాధవి దూకుడు
● కాంగ్రెస్ బరిలో సాంప్రదాయ ఓట్లకు చిల్లు అంటూ వైసీపీలో ఆందోళన

కడప, ఏప్రిల్ 19 (ఆంధ్ర జ్యోతి): సీఎం జగన్‌ను సొంత జిల్లాలోనే దెబ్బకొట్టాలని దివంగత ముఖ్యమంత్రి రాజన్న బిడ్డ, జగన్ సోదరి పర్సెక్టుగా డిసైడ్ అయినట్లు ఉన్నారు. ముల్లును ముల్లుతోనే తీయాలనే భావనను వంటబట్టించుకుంటున్నట్లు ఉన్నారు. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్న తీరును చూస్తే నిజమే అనిపిస్తుంది. కడప పార్లమెంట్ నుంచి వైఎస్ షర్మిల పోటీ చేస్తున్నారు. పొత్తుల్లో భాగంగా కమలాపురాన్ని మిత్రపక్షమైన సీపీఐకి కేటాయించారు. ఇక తొలిజాబితాలో బద్వేల్ నుంచి విజయజ్యోతిని బరిలోకి దింపింది. అయితే ఇపుడు కడప అసెంబ్లీ నుంచి వైసీపీకి గుడ్‌బై చెప్పిన అఫ్జల్‌ఖాన్‌ను బరిలో దించుతున్నట్లు చెబుతున్నారు. ఈ నిర్ణయం వైసీపీకి భారీ షాక్ అని అంటున్నారు. కడప పార్లమెంట్‌కు టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్‌ల మధ్య ముక్కోణపు పోటీ జరగనుంది. టీడీపీ, వైసీపీలు ఇప్పటికే వారి అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించుకున్నారు. షర్మిల మాత్రమే తన జట్టును ప్రకటించాల్సి ఉంది. అందుకు వ్యూహాత్మకంగా బలమైన అభ్యర్థుల కోసం వేట సాగిస్తోంది.

పనిచేయని వైసీపీ నేతల బుజ్జగింపులు


రాష్ట్రస్థాయిలో కీలకమైన ముస్లిం నాయకుడిగా ఉన్న అఫ్జల్‌ఖాన్ ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. మళ్లీ ఆయనను పార్టీలోకి తీసుకొచ్చేందుకు ఎంపీ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, మేయర్, జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు తదతర వైసీపీ నేతలు నానా రకాలుగా బుజ్జగించారు. కడప అసెంబ్లీ టికెట్‌పై అఫ్జల్‌ఖాన్‌కు ఆసక్తి ఉంది. ఇందులో భాగంగానే వైఎస్ కుటుంబానికి విధేయుడిగా నిలిచారు. 2009లో టికెట్ ఆశించారు. అప్పట్లో అంజాద్‌బాషాకు ఇచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో అఫ్జల్‌ఖాన్ పీఆర్పీ నుంచి పోటీ చేసి ముక్కోణపు పోరులో సుమారు 17వేలకు ఓట్లుకు పైగా తెచ్చుకున్నారు. అయితే జగన్ పార్టీ పెట్టడంతో ఆయన వెంట నడిచారు. 2016, 2019లో కడప టికెట్‌ను ఆశించారు. అప్పట్లో అంజాద్‌బాషకు ఇచ్చారు. ఈసారైన టికెట్ వస్తుందని ఆశించారు. ఈసారి అంజాద్‌బాషాకే ఇచ్చారు. జనాభిప్రాయం మేరకు టికెట్ ఇవ్వకుండా కేవలం కోటగిరి కోసమే టికెట్ ఇచ్చారనే అభిప్రాయం ఉంది. అందుకే వైసీపీకి రాజీనామా చేశారు.

కాంగ్రెస్ గూటికి అఫ్జల్‌ఖాన్..

వైసీపీకి గుడ్‌బై చెప్పిన అఫ్జల్‌ఖాన్ శనివారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కడప అసెంబ్లీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. కడప అసెంబ్లీలో 2.70 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయి. అయితే 70వేలకు పైగా ఓట్లు ముస్లిం ఓట్లు ఉన్నాయి. ఈ ఓట్ల ఆధారంగా 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లో నెగ్గుతూ వచ్చారు. అయితే ఈసారి టీడీపీ ఆర్.శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవిని బరిలో దింపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీ తరపున డిప్యూటీ సీఎం అంజాద్ బాష ఉన్నారు. అయితే ఐదేళ్ల పాలనలో జనం గరంగరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ముస్లిం మైనార్టీల్లో అఫ్జల్‌ఖాన్‌కు ఓ ప్రత్యేక వర్గం ఉంది. ఈయన 2014, 2019 ఎన్నికల్లో అఫ్జల్‌ఖాన్ కమలాపురం, రాయచోటిల్లో ప్రచారం నిర్వహించారు. అప్పట్లో ఆయనకు సంబంధించి ఓట్లు వైసీపీకి వేశారంటారు. అయితే ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం, ముస్లిం మైనార్టీల్లో బలమైన నేతగా ఉండడం వైసీపీని కలవరపాటుకు గురిచేస్తోంది.

అఫ్జల్‌ఖాన్ వైపు మైనార్టీల అడుగులు..

సొంత జిల్లా వాసి జగన్ కావడంతో కడప జనం ఆయన్ను రాజశేఖర్‌రెడ్డిని దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేశారు. 2004 నుంచి వరుసగా కాంగ్రెస్, వైసీపీ ఎమ్మెల్యేలను, మున్సిపల్, పార్లమెంట్ స్థానాలను కట్టబెడుతూ వచ్చారు. అయితే జగన్ సీఎం, అంజాద్‌బాష డిప్యూటీ సీఎం అయిన తర్వాత కడపలో భూకబ్జాలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా వక్ఫ్‌ఆస్తులు, ముస్లింల స్థలాలు ఎక్కువగా అన్యాక్రాంతం అయ్యాయంటారు. ఇప్పటికే చాలా మంది ముస్లింలు వైసీపీ పాలన అంటే భయపడే పరిస్థితి వచ్చింది. నిన్నటి దాకా వైసీపీలో కీలకంగా ఉన్న ముస్లిం మైనార్టీ నేతలు ఇపుడు అఫ్జల్‌ఖాన్ వెంట నడిచేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.



వటపత్రశాయికి వరహాల లాలి..

● సింహవాహనంపై సీతారామలక్ష్మణుల అభయం



ఒంటిమిట్ట, ఏప్రిల్ 19: కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం రాత్రి సీతారామలక్ష్మణులు సింహవాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులకు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీవారి దశావతారాల్లో నాల్గవది నరసింహావతారం కావడం.. సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడని వాహన సేవలో అంతరార్థం. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

వటపత్రశాయి అలంకారంలో రాముడి వైభవం

కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం జలప్రళయం సంభవించినప్పుడు మహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటన వేలిని నోటిలో పెట్టుకొని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తు చేస్తూ మహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామి వారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు. కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శనివారం ఉదయం నవనీత కృష్ణాలంకారం, రాత్రికి హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.





అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్.. సంక్షోభంలో సంక్షేమం

● కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 19: జగన్ పాలనలో అప్పులు ఫుల్-అభివృద్ధి నిల్-సంక్షోభంలో సంక్షేమం అని మూడు ముక్కల్లో చెప్పవచ్చని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1956 నుంచి 2024 వరకు 58 ఏళ్లలో 16మంది ముఖ్యమంత్రుల పాలనలో రాష్ట్ర వాటాగా చేసిన అప్పు రూ.లక్ష కోట్లు అన్నారు. 2014 నుంచి 2019 వరకు ఐదు సంవత్సరాలలో చంద్రబాబు చేసిన అదనపు అప్పు రూ. 1.50 లక్షల కోట్లు, 2019 నుంచి 2024 వరకు జగన్ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ.8.50 లక్షల కోట్లు అన్నారు. రూ.375 కోట్ల కోసం జగన్ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని తాకట్టు పెట్టిందన్నారు. మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని హోల్‌సేల్‌గా తాకట్టుపెట్టడం తథ్యమని తులసిరెడ్డి అన్నారు. మనది వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం, వ్యవసాయానికి సాగునీటి రంగం గుండెకాయలాంటిదన్నారు. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు బడ్జెట్‌లో వ్యవసాయ, సాగునీటి రంగాలకు పెద్దపీట వేసేవన్నారు. కానీ జగన్ ప్రభుత్వం ఈ రెండు రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయం గణనీయంగా తగ్గించిందన్నారు. దీని వల్ల సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయన్నారు. నిర్వహణ ఖర్చులేక గేట్లు తెగిపోయి ప్రాజెక్టులే కొట్టుకుపోయాయన్నారు. జగన్ పాలనలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రయాణికులు భూలోకంలో యమలోకం చూస్తున్నారన్నారు. జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందంగా తయారైందన్నారు. ప్రజలకు ఇచ్చింది గోరంత, లాక్కున్నది కొండంత అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వేడెక్కిన సార్వత్రిక సమరం

● ఊపందుకున్న నామినేషన్లు ● పలువురు దాఖలు ● నేడు షర్మిల నామినేషన్

కడప, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఒక పక్క మండుటెండలు, బయటకు వస్తే ఎండ, వడగాల్పులు, ఇంట్లో ఉంటే ఉక్కపోత ఇది కడప వాసులు అనుభవిస్తున్న తీరు. అయితే ఇపుడు మే 13న జరిగే పోలింగ్‌కు రెండు రోజుల క్రితమే నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు తమ జాతకాలు చూసుకొని నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. టీడీపీ, వైసీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. కడప పార్లమెంట్‌కు టీడీపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా, శుక్రవారం సిట్టింగ్ ఎంపీ అవినాష్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఇక శనివారం పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నామినేషన్ దాఖలు చేయనున్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు 14 నామినేషన్లు దాఖలయ్యాయి. రెండో రోజు కడప పార్లమెంట్ నుంచి వైసీపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డి దాఖలు చేశారు. ఇక స్వతంత్ర అభ్యర్థిగా షణ్ముకరెడ్డి దాఖలు చేశారు. కడప అసెంబ్లీకి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సలావుద్దీన్, స్వతంత్ర అభ్యర్థి హరివెంకటరమణ దాఖలు చేశారు. ఇక జమ్మలమడుగు అసెంబ్లీకి బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీకర్‌రెడ్డి, అదే పార్టీ నుంచి హరిప్రియ, జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక నుంచి రామదాసు నామినేషన్ దాఖలు చేశారు. ఇక ప్రొద్దుటూరు అసెంబ్లీ నుంచి టీడీపీ అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా బొల్లవరం వెంకటప్రసాద్‌రెడ్డి, భరోసా పార్టీ నుంచి చింతా శోభన్‌బాబు దాఖలు చేశారు. ఇక మైదుకూరు నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునాథరెడ్డి, అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి శ్రీయపురెడ్డి దాఖలు చేశారు. కమలాపురం, పులివెందుల, బద్వేలు అసెంబ్లీలకు ఇంకా నామినేషన్ దాఖలు కాలేదు.

కోడ్ ఉల్లంఘన

కడప పార్లమెంటు స్థానానికి వైసీపీ అభ్యర్థిగా వైఎస్ అవినాస్‌రెడ్డి శుక్రవారం కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేసే సమయంలో కోడ్ ఉల్లంఘించారు. 100 మీటర్ల పరిధిలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో పాటు తనకు మద్దతుగా మరో నలుగురు మాత్రమే ఉండాలి. కానీ కలెక్టర్ చాంబరుకు (40-50 మీటర్లు) సమీపంలో పెద్దఎత్తున వైసీపీ మద్దతుదారులు చేరుకున్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమిస్తూ అక్కడే బాతాఖానీలతో కాలక్షేపం చేశారు. కొంతసేపటి తరువాత పోలీసు అధికారులు మేల్కొని ఎన్నికల ఉల్లంఘన అంటూ వారందరిని అక్కడ నుంచి పంపించారు.



ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ వైఎస్ అవినాష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసేందుకు మందీమార్బలంతో కలెక్టరేట్‌లోకి వెళుతున్న దృశ్యం

ఎమ్మెల్యేకి రూ.40 లక్షలు.. ఎంపీకి రూ.95 లక్షలు

- అంతకంటే వ్యయం మించకూడదు
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 19: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయం రూ.40 లక్షలకు మించరాదని, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయం రూ.95 లక్షలకు మించరాదని ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్, ఎస్‌జీ మూన్, వైభవ్ శుక్ల తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జిల్లాకు నియమితులైన వారు శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ, ఎంసీఎంసీ కమిటీ, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ కమిటీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికల నిర్వహణ నియమాలు-2022లోని నియమం 90 ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయం రూ.40 లక్షలకు మించరాదని లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయం రూ.95 లక్షలకు మించరాదని తెలిపారు.

జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ, జిల్లాలో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయాన్ని ప్రతిరోజూ పరిశీలించి రోజు వారి నివేదికను వారికి పంపాలన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచే అతడి ఖాతాల్లో ఖర్చు నమోదు చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్, 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన వ్యయ కమిటీ సభ్యులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్‌టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

- వ్యయ పరిశీలకుడు కేఎస్ రమేష్‌భారతి



అకౌంట్ సిబ్బంది, నోడల్ అధికారులతో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు కేఎస్ రమేష్‌భారతి

పులివెందులటౌన్, ఏప్రిల్ 19: సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కడప పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కేఎస్ రమేష్‌భారతి (ఐఆర్ఎస్) ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఆర్వో కార్యాలయంలో అకౌంట్ సిబ్బంది, నోడల్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషనల్ దాఖలు చేసిన నాటికి అభ్యర్థుల ఖర్చులను లెక్కించాలన్నారు. ఎంపీ అభ్యర్థికి రూ.95 లక్షలు, ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.40 లక్షలు నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఎలక్షన్ ముగిసే వరకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌లోని అన్ని విభాగాలను వారు పరిశీలించారు. 1950 కాల్ సెంటర్ హెల్ప్ డెస్క్, సువిధ, వెబ్‌కాస్టింగ్ తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ వెంకటేశులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నేతల ఇసుక దందా

- పెన్నానదిని గుల్ల చేసిన మాఫియా
- వాటర్ వర్క్స్‌కు సమీపంలోనే తవ్వకాలు
- ఎన్నికల విధుల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు
- ఇదే అదునుగా చెలరేగిపోతున్న ఇసుకాసురులు
- రాత్రి, పగలు వందలాది ట్రాక్టర్లతో రవాణా
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 19: వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో ప్రొద్దుటూరులో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే అధికారులే లేరని పలువురు విమర్శిస్తున్నారు. అధికార పార్టీ ముఖ్యనేత, ఆయన కుటుంబ సభ్యులే నేరుగా ఇసుక దందాను సాగించారని పలు ఆరోపణలున్నాయి. స్వంత టాక్టర్లు పెట్టుకొని రోజువారి అక్రమ ఆదాయ మార్గంగా ఇసుక రవాణాను మార్చుకొని ఈ ఐదేళ్లు నిరాటంకంగా కొనసాగించారని చెబుతారు. దీంతో ఇసుకదందాలో వచ్చిన కోట్ల రూపాయల డబ్బు ఈ ఎన్నికల్లో ప్రభావితం చేయనున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇసుక తవ్వకాలతో తాగునీటికి డేంజర్ బెల్స్

ప్రొద్దుటూరు మండలంలోనే ఎక్కడా ఇసుక క్వారీకి ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదు. ఇప్పటికే మండల పరిధిలో పారుతున్న పెన్నానదిలో ఇసుక తవ్వకాలు జోరుగా జరిపి పెన్నానదిలో పూర్తి స్థాయిలో ఇసుక మేటలు అంతరించిపోయాయి. చాలా చోట రాళ్లు బయటకు తేలాయి. దీంతో మూడు లక్షల జనాభా గల ప్రొద్దుటూరు నియోజకవర్గ వాసుల తాగునీటికి ఈ పెన్నా రివర్ బెడ్డే దిక్కు. ఐదేళ్లలో సాగించిన ఇసుక తవ్వకాల వల్ల రాబోవు రోజుల్లో ఇక్కడ నీటి కష్టాలు తప్పవని వాటర్‌వర్క్స్ అధికారులు హెచ్చరిస్తున్నారు. మైలవరం రిజర్వాయర్లో ఇప్పటికే నీళ్లు అడుగంటాయి. ఈ సారి వర్షాలు రాకపోతే తీవ్రమైన తాగునీటి ఎద్దడి తప్పదు. రివర్‌బెడ్‌లో వుండే తాగునీటి బోర్లు ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి.

వైసీపీలో చేరిన వారికి దందాలో చోటు

ప్రొద్దుటూరు పరిసర ప్రాంతంలో పెన్నానదిలో డేంజర్‌బెల్స్ ఎప్పుడో మోగించినా ఇక్కడ వైసీపీకి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఈ దందాను మూడు పూలు ఆరు కాయలుగా సాగించింది. తాము అధికారంలో వున్నప్పుడే ఇళ్లు చక్కపెట్టుకోవాలనే చందంగా రాత్రి, పగలు ఇసుక దోపిడీకి తెగబడ్డారు. దాదాపు వందల కోట్లు ఇసుక అక్రమ రవాణాలోనే ఆర్జించారు. దీనికి తోడు తమ వెంటనడిచే అనుచర గణానికి డ్రైవర్లకు, ప్రైవేటు గన్‌మెన్‌లకు పార్టీలో చేర్చుకునే చోటమోటా నేతలందరికి ఆదాయ మార్గం ఇసుక ట్రాక్టర్లు పెట్టుకుని ఇసుక దందా నడుపుకోవడానికి ఆదాయ మార్గంగా చూపారు. దీంతో ఇసుక అక్రమ రవాణా ద్వారా రోజు వేలాది రూపాయల సంపాదనతో అధికార వైసీపీలో పెద్ద ఎత్తున కార్యకర్తలుగా తిరుగుతున్నారు.

ఎన్నికల విధుల్లో రెవెన్యూ, పోలీసు యంత్రాగం

ఎన్నికల విధుల్లో రెవెన్యూ పోలీసు యంత్రాంగం నిండా మునిగి వుండటంతో ఇదే అదనుగా వైసీపీ అనుచర ఇసుక మాఫియా పెద్ద ఎత్తున మండల పరిధిలోని చౌడూరు నుంచి పెద్దశెట్టిపల్లె, రామాపురం, దొరసానిపల్లె, రామేశ్వరం వాటర్‌వర్క్స్ వద్ద, ఆర్‌టీపీపీ రోడ్డు, ముక్తియార్ ఆయిల్ మిల్లు ఏరియా, ఎర్రగుంట్ల రోడ్డులోని అయప్ప స్వామి దేవళం వద్ద కల్లూరు తాళ్లమాపురం గ్రామాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నది.

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

ఇసుక అక్రమ రవాణాలను అరికట్టే విధుల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్), సివిల్ పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అండ్ జియాలజీ అధికారులు, ఇరిగేషన్ అధికారులందరికి ఇసుక తవ్వకాలను అక్రమ రవాణాను అడ్డుకునే అధికారాలు వున్నాయి. కానీ ఈ యంత్రాంగం అంతా చోద్యం చూస్తుండటం కొందరు అధికారులకు నెల మామూళ్లు వుండగా ఆఖరికి బ్లూకోల్ట్ టీంలకు కూడా ట్రాక్టర్‌కు రూ.500 వంతున ఇసుక మాఫియా అందజేస్తున్నట్లు సమాచారం.

ఎన్నికల ఖర్చులకు ఇసుక దందా డబ్బు

అధికార వైసీపీకి చెందిన నేతలకు ఈ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుచేయడానికి ఇసుక దందా డబ్బు పెద్ద ఎత్తున బయటకు తీస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు ప్రతిపక్ష పార్టీలో చోటా మోటా నేతలందరికి గాలం వేయడానికి సైతం ఈ డబ్బు పెద్ద ఎత్తున ఆశచూపి పార్టీలోకి తీసుకుంటున్నట్లు ఆ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. రోజు పెద్ద ఎత్తున అక్రమ ఆదాయ మార్గంగా వుండే ఇసుక రవాణాను మాత్రం నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.



పెన్నానది నుంచి జోరుగా రవాణా సాగిస్తున్న ఇసుక టాక్టర్లు

ఎన్నికల విధులున్నా ఇసుక దోపిడీని అరికడతాం

– మురళీధర్, డీఎస్పీ, ప్రొద్దుటూరు



ఎన్నికల విధుల్లో వున్నా అసాంఘిక నేరా లను అరికట్టే బాధ్యత మాదే. పెన్నా నదిలో ఇసుక దోపిడీని అరికట్టడానికి బ్లూకోల్ట్ టీంలు పెడతాం. సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు సైతం వారి దృష్టికి వస్తే ఇసుక టాక్టర్లను పట్టుకుంటు న్నారు. కేసులు కూడా నమోదవుతు న్నా యి. సివిల్ పోలీసులకు లా అండ్ ఆర్డర్ ప్రధానంగా వుంటుంది. ఇసుక, గుట్కా, మద్యం కోసం ప్రత్యేకంగా సెబ్ వుంది.



పోటోలు తీస్తుంటే ముఖాలకు చేతులు అడ్డం పెట్టుకుంటున్న దృశ్యం

నన్ను క్షమించండి

- మళ్లీ కేసుల కోసం కోర్టుల వెంట తిరిగే పరిస్థితి తెస్తున్నారు
- ఓటు అడిగేందుకు మీదగ్గరకు నేను రాలేకపోతే...
- వైఎస్ షర్మిలకు ఓటు వేసి గెలిపించండి : సునీత



విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ సునీత

పులివెందుల, ఏప్రిల్ 19: "ప్రజలందరూ జరుగుతున్న పరిస్థితులను గమనిస్తున్నారు. మీఅందరి దగ్గరికి ఓటు అడిగేందుకు నేను రాలేకపోతే నన్ను క్షమించండి.. వైఎస్ షర్మిలకు ఓటు వేసి గెలిపించండి" అని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె విలేకరులతో మాట్లాడారు.

గడచిన ఐదేళ్లుగా న్యాయం కోసం పోరాటం సాగిస్తున్నా అన్నారు. పులివెందుల ప్రజలందరికీ ఈ విషయం తెలుసన్నారు. ఐదేళ్లలో ఐదుసార్లు కూడా తాను మీడియా ముందుకు రాలేదన్నారు. రెండు నెలలుగా తమకు జరిగిన అన్యాయాన్ని మీముందుకు తెస్తున్నా అన్నారు. ఐదు సంవత్సరాలలో ఎవరెన్ని మాటలు మాట్లాడారో ఎవరు ఎంత చేశారో, నాన్నను ఎంత అవమానించారో మీ అందరికి తెలుసు అన్నారు. అయినా కూడా తాను నోరుమెదప లేదన్నారు. తనకు న్యాయం చేయాలని ప్రజల ముందుకు వచ్చేసరికి మళ్లీ కేసులు పెడుతున్నారన్నారు. దీంతో మళ్లీ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. మనకున్నది కేవలం మూడు వారాల సమయం మాత్రమే అన్నారు. ఇటువంటి పరిస్థతుల్లో మీ ముందుకు వచ్చి ఓటు అడగకపోతే తనను మన్నించాలని అన్నారు. తనకు న్యాయం జరిగేందుకు వైఎస్ షర్మిలను హస్తం గుర్తుపై ఓట వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నా అన్నారు. మురారిచింతల గ్రామంలో ఒక వ్యక్తిని వైసీపీ వారు చితకబాదారన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం ఉందా? ఏం చేస్తున్నారు వీరు అని ప్రశ్నించారు. ప్రజలకు నచ్చిన విధంగా వారు ఉండేందుకు కూడా అవకాశం లేదా అన్నారు. ప్రజా స్వామ్యంలో ఎవరికి నచ్చిన విధంగా వారు ఉండేందుకు అవకాశం ఉందన్నారు. ప్రజలే జరుగుతున్న విషయాలను గమనించి షర్మిలకు ఓటు వేయాలని డాక్టర్ సునీత కోరారు.

వ్యక్తిపై దాడి..

- 11 మందిపై కేసు నమోదు

పులివెందుల, ఏప్రిల్ 19: లింగాల మండలంలోని మురారి చింతల గ్రామంలో చలమారెడ్డి అనే వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో బాబ్‌జాన్‌తో పాటు మరో పది మందిపై కేసు నమోదు చేసినట్లు లింగాల ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. గురువారం చలమారెడ్డి అనే వ్యక్తి బాబ్‌జాన్ కుటుంబ సభ్యులలో ఒకరిని టీడీపీలో చేర్పించేందుకు ప్రయత్నించాడన్నారు. దీతో బాబ్‌జాన్ మరో పది మంది కలిసి చలామారెడ్డిపై దాడి చేశారన్నారు. ఈ ఘటనలో వారందరిపై కేసు నమోదు చేశామన్నారు.

వైసీపీలో అన్యాయం జరిగిందని..

- ఎన్డీయే కూటమిలోకి వెళ్లేందుకు సిద్ధం
- ఎమ్మెల్సీ వర్గీయుల సమావేశం



ఎస్.ఉప్పలపాడు గ్రామంలో సమావేశమైన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గీయులు

జమ్మలమడుగు, ఏప్రిల్ 19: జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గీయులు అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన తర్వాత నుంచి ఆయన వర్గీయులకు కష్టాలు ప్రారంభమైనట్లు పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో మాజీ తుంగభద్ర హెచ్ఎల్‌సీ ఛైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మైలవరం, జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన రామసుబ్బారెడ్డి వర్గీయులు శుక్రవారం ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మైలవరం మండలానికి చెందిన వద్దిరాల, గొల్లపల్లె, అనంతరాయునిపేట, నవాబుపేట, కర్మలవారిపల్లె, ఎస్.ఉప్పలపాడు గ్రామం, వేపరాల, కల్లుట్ల, దొమ్మరనంద్యాల, తదితర గ్రామాల నేతలు సమావేశంలో పాల్గొన్నారు. వైసీపీ పాలనలో రామసుబ్బారెడ్డి వర్గీయులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని, తాము ఏదైనా సమస్య కోసం వెళ్లినప్పుడు మీరు తనకు ఓటు వేయలేదని.. గతంలో రామసుబ్బారెడ్డికి ఓట్లు వేశారని తదితర విమర్శలు చేశారని చెప్పుకున్నట్లు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఇప్పటికే ఆ వర్గమంతా పూర్తి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అయితే ఇటీవల మైలవరం మండలంలోని ఓ గ్రామం వద్ద రామసుబ్బారెడ్డి, సుధీర్‌రెడ్డిలు ప్రచార కార్యక్రమంలో వెళ్లినప్పుడు కార్యకర్తలు, నాయకుల విషయంలో మాటా మాటా పెరిగిందని, ఆ రోజు నుంచి రామసుబ్బారెడ్డి వర్గీయులంతా పూర్తి అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలకు రామసుబ్బారెడ్డి, అలాగే ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి వద్దకు వెళ్లి తమకు న్యాయం జరిగితే ఉంటామని, లేనిపక్షంలో ఎన్డీయే కూటమిలోకి వెళ్లిపోతామని శ్రీనివాసులరెడ్డి వద్ద పలువురు నేతలు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏదేమైనా సుమారుగా మైలవరం మండలంలో 25 మంది ఆయా గ్రామాలకు చెందిన నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో వైసీపీ నాయకుల్లో కొంతవరకు భయం పుట్టుకొచ్చినట్లుగా తెలుస్తోంది.



నిర్మానుష్యంగా ఉన్న కోటిరెడ్డి కూడలి



నిర్మానుష్యంగా ఉన్న ఏడురోడ్ల కూడలి



ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులు



ఎండ ప్రచండం

- భానుడి భగభగలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

కడప (సెవెన్‌రోడ్స్), ఏప్రిల్ 19: వేసవి కాలం ఆరంభం నుండే భానుడి ప్రతాపంతో ఎండలు మండుతున్నాయి. సూర్యోదయం నుంచి భానుడి భగభగలతో సెగలు కక్కుతు న్నాయి. ఉదయం 8 నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో జనం బయ టకు అడుగు పెట్టాలంటే జంకుతున్నారు. ఎండల ధాటికి చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ అవస్థలు పడుతున్నారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు మొదలుకొని వృద్ధులు, అనారోగ్య బాధితులు, దినసరి కూలీలు, కార్మికులు, ఉద్యోగస్తులు ఇలా ప్రతి ఒక్కరు వేసవి తీవ్రతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక భానుడి ప్రతా పానికి పశుపక్ష్యాదులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఇక ఇంట్లో ఉక్కపోత, బయట తిరిగితే వడగాల్పులతో జనం జంకుతున్నారు. విధిలేని పరిస్థితుల్లోనే బయటకు వెళ్లాల్సి వచ్చినా మధ్యాహ్నం 12 గంటల లోపే ఇళ్లకు చేరుకుంటున్నారు. దీంతో కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, జమ్మల మడుగు లాంటి నగరాల్లో జనాలు లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇక జిల్లాలో శుక్రవారం నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. సింహాద్రిపురం 45.6, ఖాజీపేట 45.1, చాపాడు 44.3, ప్రొద్దుటూరు 44.2, కడప, పెండ్లిమర్రి 43.7, జమ్మలమడుగు 43.6, కలసపాడు 43.4, ఎర్రగుంట్ల 43.3, తొండూరు 43.2 ముద్దనూరు 43.1 బి.కోడూరు 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఆటో దగ్ధం

కడప నగరంలోని సంధ్యా సర్కిల్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఆటో స్టాండ్‌లో ఉన్న ఓ ఆటో ఎండధాటికి కాలిపోవడం తీవ్ర బయాందోళనకు దారీ తీసింది. ఆటో స్టాండులో ఆటోను ప్యాసింజర్ల కోసం ఉంచారు. ఆటో డ్రైవర్ బయట ఉన్నారు. ఎండ వేడిమికి ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆటో దగ్ధం అయ్యింది. ఆ సమయంలో ఆటోలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అదే సమయంలో డీసీసీ బ్యాంకు ఎదురుగా ఉన్న ఒక హోటల్‌లో మంటలు చెలరేగాయి. ఈ సంఘటనలను బట్టి జిల్లాలో ఎండులు ఎలా మండుతున్నాయో అర్థం అవుతుంది.



ఎండ వేడిమికి కడప నగరం సంధ్యా సర్కిల్‌లో మంటలకు దగ్ధమవుతున్న ఆటో







ఉప ఎన్నిక తర్వాత అదే కుటుంబానికి చుక్కెదురు

హ్యాట్రిక్ ఇవ్వని బద్వేలు ● ఒకే ఊరు నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు ● ఉద్యోగాలు వదిలి ఎమ్మెల్యేలుగా..

బద్వేలుటౌన్

బద్వేలు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయాలపై జిల్లా వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఇందుకు కారణం లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది ఉప ఎన్నిక అనివార్యమైతే అనంతర సార్వత్రిక ఎన్నిక అదే కుటుంబానికి విజయం వరించదనేది నియోజకవర్గ చరిత్ర. బద్వేలు నియోజకవర్గం మొట్టమొదటి ఎమ్మెల్యేగా వడ్డెమాను చిదానందం 1952లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం పొందారు. అనంతరం 1963లో వడ్డెమాను చిదానందం అనంతరం ఉప ఎన్నిక జరిగినా ఆఎన్నిక వడ్డెమాను కుటుంబీకులను వరించలేదు. అటుతర్వాత దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి వారసురాలుగా కొండ్రెడ్డి విజయమ్మ విజయం సాధించినా ఉప ఎన్నిక అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నిక వీరారెడ్డి కుటుంబాన్ని గట్టెక్కించలేకపోయింది. 2021లో గుంతోటి వెంకటసుబ్బయ్య దివంగతులవడం ఆయన స్థానంలో ఆయన సతీమణి ఉప ఎన్నిక లో గెలిచింది. ప్రస్తుతం ఉప ఎన్నిక తర్వాత జరిగే సార్వత్రిక ఎన్నిక ఇది. ప్రస్తుతం అధికార పక్షం పాలనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత సుధారాణిని గట్టెక్కిస్తుందా లేక ఉప ఎన్నిక అనంతర సార్వత్రిక ఎన్నిక చరిత్రను పునరావృత్తం చేస్తుందా వేచిచూడాలి.

ఒకే ఊరి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు

అట్లూరు మండలం కమలకూరు పంచాయితీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ జాబితాలో వడ్డెమాను చిదానందం 1952, 1962లో స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొందారు. బి. రత్నసభాపతి 1955లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1963లో ఉప ఎన్నిక సందర్భంగా నాగిరెడ్డి సుబ్బారెడ్డి కాంగ్రెస్ తరపున గెలుపొందారు.

వడ్డెమాను చిదానందం

చిదానందానికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన చనిపోయిన తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో పెద్ద కుమారుడు వడ్డెమాను వెంకట రమణారావు పోటీ చేసినా ఓడిపోయారు. తరువాత చిదానందం చిన్నకుమారుడు వడ్డెమాను శివరామక్రిష్టారావు సాధారణ ఎన్నికల్లో రెండుసార్లు బిజివేముల వీరారెడ్డిపై గెలిచారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యవిధాన పరిషత్తు ఛైర్మన్‌గా పనిచేశారు. తన ప్రత్యర్థి వీరారెడ్డి మరణం తరువాత శివరామక్రిష్టారావు రాజకీయాలకు దూరంగా ఉన్నారు.



సర్పంచి మొదలు మంత్రిస్థాయికి


బిజివేముల వీరారెడ్డి 1955, 1956లలో మొదటిసారి చెన్నంపల్లె పంచాయితీ నుంచి సర్పంచిగా గెలుపొందారు. అనంతరం బద్వేలు నియోజకవర్గంలో 1967, 1972లల్లో ఆవుదూడ కాంగ్రెస్ తరఫున గెలుపొందారు. 1983లో స్వతంత్ర అభ్యర్థిగా, 1985, 1994, 1999 లో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది, వ్యవసాయశాఖ మంత్రిగా, చిన్ననీటిపారుదల శాఖా మంత్రిగా, క్యాబినెట్ మంత్రిగా విధులు నిర్వహించారు. వీరా రెడ్డి మరణానంతరం వీరారెడ్డి కుమార్తె కొండ్రెడ్డి విజయమ్మ టీడీపీ నుంచి 2001లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.

సర్కారు కొలువులను వదిలేశారు

బద్వేలు ఎమ్మెల్యేలుగా పోటీకి సిద్ధమైన వారు పలువురు సర్కారు కొలవులను వదులుకుని వచ్చిన వారున్నారు. వారిలో కాశినాయన మండలం వరికుంట్లకు చెందిన డీసీ గోవిందరెడ్డి గతంలో ఆర్డీఓగా పనిచేశారు. వీరు 2004లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం బద్వేలు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గంగా రిజర్వ్ అయిన తరువాత శ్రీకాళహస్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న బద్వేలు డివిజన్ పోరుమామిళ్ల వాసి పీఎం కమలమ్మ తొలిసారిగా 2009లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలు పొందారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బద్వేలు డివిజన్ పోరుమామిళ్ల వాసి తిరు వీధి జయరాములు ఎమ్మెల్యేగా గెలు పొందారు. బద్వేలు డివిజన్ పరిధి గోపవరం మండలం వల్లెలవారిపల్లె వాసి, డాక్టర్‌గా పనిచేస్తున్న జి. వెంకటసుబ్బయ్య 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2021లో ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య అనారోగ్యం తో మృతి చెందడంతో వారి సతీమణి డాక్టర్ దాసరి సుధ ఉపఎన్నికల్లో వైసీపీ తరపున గెలుపొందారు.

హ్యాట్రిక్ ఇవ్వని నియోజకవర్గం

బద్వేలు నియోజకవర్గాన్ని అతిరథమహారథులు పాలించినా ఎవరికీ హ్యాట్రిక్ గెలుపు దక్కలేదు. మొట్టమొదటి ఎమ్మెల్యేగా గెలిచిన స్వతంత్ర అభ్యర్థి వడ్డెమాను చిదానందం రెండు పర్యాయాలు మాత్రమే గెలుపొందారు.


వడ్డెమాను చిదానందం


బండారు రత్నసభాపతి


నాగిరెడ్డి సుబ్బారెడ్డి


బిజివేముల వీరారెడ్డి


శివరామకృష్ణారావు


కొండ్రెడ్డి విజయమ్మ


పీఎం కమలమ్మ


జి.వెంకటసుబ్బయ్య

అనంతర ఎన్నికల్లో వడ్డెమాను చిదానందం పెద్ద కుమారుడు వడ్డెమాను వెంకట రమణారావు ఎన్నికల్లో రాణించలేక పోయినా రెండో కుమారుడు వడ్డెమాను శివరా మ కృష్ణారావు మరో రెండు దఫాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో వడ్డెమాను కుటుంబీకులు మొత్తం నాలుగు పర్యాయాలు బద్వేలు పాలిం చారు. తర్వాత బిజివేముల వీరారెడ్డి దివంగతులయ్యాక వడ్డెమాను శివరామకృష్ణారావు రాజకీయాల నుంచి వైదొలిగారు. సర్పంచి స్థాయి నుంచి రాజకీయాలు చేసిన బిజివేముల వీరారెడ్డి మంత్రిగా రాణించినా గెలుపులో హ్యాట్రిక్ సాధించలేక పోయారు. వీరారెడ్డి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా ఆయన తర్వాత ఆయన కుమార్తె కొండ్రెడ్డి విజయమ్మ ఒక పర్యాయం ఎమ్మెల్యేగా గెలవడంతో వీరారెడ్డి కుటుంబీకులు మొత్తం ఏడుపర్యాయాలు విజయం పొందారు.

సంవత్సరం	విజేత	పార్టీ
1952	వడ్డెమాను చిదానందం	స్వతంత్ర
1955	బండారు రత్నసభాపతి	ప్రజాసోషలిస్ట్
1962	వడ్డెమాను చిదానందం	స్వతంత్ర
1963	నాగిరెడ్డి సుబ్బారెడ్డి	కాంగ్రెస్ ఉప ఎన్నిక
1967	బిజివేముల వీరారెడ్డి	కాంగ్రెస్
1972	బిజివేముల వీరారెడ్డి	కాంగ్రెస్

సంవత్సరం	విజేత	పార్టీ
1976	వడ్డెమాను శివరామక్రిష్టారావు	జనతా
1983	బిజివేముల వీరారెడ్డి	స్వతంత్ర
1985	బిజివేముల వీరారెడ్డి	టీడీపీ
1989	వడ్డెమాను శివరామక్రిష్టారావు	కాంగ్రెస్
1994	బిజివేముల వీరారెడ్డి	టీడీపీ
1999	బిజివేముల వీరారెడ్డి	టీడీపీ

సంవత్సరం	విజేత	పార్టీ
2001	కొండ్రెడ్డి విజయమ్మ	టీడీపీఉపఎన్నిక
2004	దేవసాని చిన్నగోవిందరెడ్డి	కాంగ్రెస్
2009	పీఎం కమలమ్మ	కాంగ్రెస్
2014	తిరువీధి జయరాములు	వైసీపీ
2019	గుంతోటి వెంకటసుబ్బయ్య	వైసీపీ
2021	డాక్టర్ దాసరి సుధారాణి	వైసీపీ ఉపఎన్నిక

ఫిర్యాదు చేయండి...

ఓటర్లను మభ్య పెడితే...

ఎన్నికల ఉల్లంఘనపై వెంటనే తెలపండి

ఫోన్ నెంబర్లు..8712644921, 8712644922, 8712644923

ఎన్నికలవ్యయ పరిశీలకులు



కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 19: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటర్లను మభ్యపెట్టే చర్యలు, ఎన్నికల కమిషన్ నిబంధనలపై వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్‌భారతి, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలపై సమాచారం అందినా, నగదు, బంగారం, మద్యం తదితరాలతో ఓటర్లను మభ్య పెట్టే వస్తువుల పంపిణీ జరిగినా, అక్రమంగా రవాణా జరిగినా తమ సెల్ నెంబర్లకు కాల్ చేసి గానీ, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కడప పార్లమెంటరీ నియోజక వర్గానికి రమేష్‌భారతి 8712644921, బద్వేలు, కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల ఫిర్యాదులను సత్యేంద్ర సింగ్ మెహారా 8712644922కు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజక వర్గాల ఫిర్యాదులను రాజేష్ కుమార్ మీనా 8712644923 కు ఫిర్యాదు చేయ వచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గుర్తుకొస్తున్నాయి...

ఆటో.. మైకు.. ఓ గుర్తు



కడప ఎర్రముక్కపల్లి, ఏప్రిల్ 19: ఎన్నికలు వస్తే పల్లెల్లో సందడి అంత ఇంత కాదు ఇప్పుడైతే రకర కాల ప్రచార సాధనాలు, డీజేలు వచ్చాయి. ఒకప్పు డు అంటే దాదాపు నాలుగు దశాబ్దాల కిందట ప్రధాన ప్రచార వాహనం రిక్షానే జనతా పార్టీ, జాతీయ కాంగ్రెస్, కాంగ్రెస్ ఎస్ తదితర జాతీయ పార్టీల అభ్యర్థులు బరిలో ఉండేవారు. అప్పట్లో రిక్షాపై మైకులతో ప్రచారం చేసేవారు. ఆవుదూడకే మన ఓటు, హస్తం గుర్తుకే మన ఓటు, రాట్నం గుర్తుకే మన ఓటు, నాగలిపట్టిన రైతు గుర్తుకే మన ఓటు అంటూ ప్రచారం చేసేవారు. ఈ ప్రచారం ఎక్కువగా రిక్షాపై సాగేది. రిక్షాలకు పోస్టర్లు అతికించి ఓ వ్యక్తి రిక్షాలో కూర్చోని వీధుల్లో తిరుగుతూ మైకులో ప్రచారం చేసేవారు. అప్పట్లో జీపులపైనే అభ్యర్థులు ప్రచారానికి ఊరూరా తిరిగేవారు. జీపుల్లో అభ్యర్థులు వస్తే వారి వెంట పిల్లలు కేకలు వేస్తూ పరుగులు పెట్టేవారు.

అభ్యర్థుల ఖర్చులను నమోదు చేయాలి

వ్యయ పరిశీలకులు కేఎస్ రమేశ్ భారతి



పులివెందుల టౌన్, ఏప్రిల్ 19: సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కడప పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కేఎస్ రమేశ్ భారతి (ఐఆర్ఎస్) ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఆర్వో కార్యాలయంలో అకౌంట్ సిబ్బంది, నోడల్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషనల్ దాఖలు చేసిన నాటికి అభ్యర్థుల ఖర్చులను లెక్కించాలన్నారు. ఎంపీ అభ్యర్థికి రూ.95లక్షలు, ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.40లక్షలు నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఎలక్షన్ ముగిసే వరకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌లోని అన్ని విభాగాలను వారు పరిశీలించారు. 1950 కాల్ సెంటర్ హెల్ప్ డెస్క్, సువిధ, వెబ్‌కాస్టింగ్ తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ వెంకటేశులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేలుపై ఇంకు చరిత్ర తెలుసా ?



కడప ఎర్రముక్కపల్లి, ఏప్రిల్ 19: ఓటు వేశారా అంటే నోటితో సమాధానం చెప్పనవసరం లేదు. నేరేడు రంగులో ఉన్న ఇంకు గుర్తు ఉన్న వేలును చూపిస్తే చాలు. సిరా గుర్తుకు ఓటుకు ఉన్న సంబంధం అటువంటిది. ఈ గుర్తు వేస్తేనే ఓటు హక్కు వినిగియోగించుకున్నట్లు గుర్తింపు ఉంటుంది. ఓటు వేసిన పౌరులకు ఆ ఇంకు ఎక్కడ తయారు అవుతుందోనన్న సందేహాలుంటాయి.

మైసూరులో పరిశ్రమ..

- కర్నాటకలోని మైసూరు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని రంగులు వార్నిష్ పరిశ్రమ ఎన్నికల సమయంలో చేతి వేలికి వినియోగించే ఇంకును తయారు చేస్తుంది.
- దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు జరిగే అంసెబ్లీ, లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇక్కడ నుంచే ఇంకును సరఫరా చేస్తారు.
- 1962 సార్వత్రిక ఎన్నికల నుంచి మైసూరు పెయింట్స్ వార్నిష్ కర్మాగారం ఉత్పత్తి చేస్తున్నా చెరిగిపోని ఇంకునే వినియోగిస్తున్నారు. ఈ సారి కూడ అక్కడి నుంచే ఇంకును సరఫరా చేయనున్నారు.


తొలుత లక్క, ఆ తరువాత పెయింట్లు

- 1937 అప్పటి మైసూరు మహారాజు నాల్మాడి కృష్ణారాజు వడియార్ ఈ ఇంకు తయారీ కర్మాగారాన్ని స్థాపించారు. అప్పట్లో దీనిపేరు మైసూరు లాక్ అండ్ పెయింట్స్ వర్క్సుగా ఉండేది. 1989లో దీనిపేరును మైసూరు పెయింట్స్ అండ్ వార్నిష్ సంస్థగా మార్చారు.
- స్వాతంత్ర్యానికి ముందువరకు మైసూరు రాజుల స్వాధీనంలో ఉండేది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఇక్కడ తొలుత నీళ్ళు వేసేందుకు కావాల్సిన లక్క తయారీకి ఈ పరిశ్రమను స్థాపించారు. చెట్లనుంచి వచ్చే జిగురు తీసుకువచ్చి ఇతర అటవీ ఉత్పత్తులను కలిపి లక్కగా మార్చి రాజముద్రను వేసేందుకు మైసూరు రాజులు ఉపయోగించేవారు. జిగురు సరఫరా తగ్గిపోవడంతో లక్కకు బదులు చెట్ల పసురు ఆధారంగా పెయింట్ల తయారీని ప్రారంభించారు. 1962లో ఒక ఓటరు పలుమార్లు ఓటు వేయకుండా నిరో ధించేందుకు చెరిగిపోని ఇంకును ఉత్పత్తి చేయాలని కేంద్రం నిర్ణయించడంతో నేషనల్ ఫిజికల్ ల్యాబరేటరీస్ ఫార్ములాతో ఇంకు ఉత్పత్తి బాధ్యతను కర్మాగారానికి అప్పగించారు.

ఈ ఇంకు ఎందుకు చెరగదంటే..

మొదట్లో ఓటు వేసిన వ్యక్తికి ఎడమచేతి చూపుడు వేలిపై ఇంకు చుక్కను పెట్టేవారు. 2006 ఫిబ్రవరి నుంచి ఓటర్ల ఎడమ చేతి వేలి గోరుపై గీతగా పెడుతున్నారు. నేరేడు పండు రంగులో ఉండే ఇంకులో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వెంటనే చెరిగిపోదు.

'వరద' కోసం కూతుళ్లు,కోడలు ప్రచారం


11 వవార్డు ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి కుమార్తెలు, కోడలు

ప్రొద్దుటూరు,ఏప్రిల్ 19: ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి నద్యాల వరదరాజుల రెడ్డి గెలుపు కోసం ఆయన కుమార్తెలు, కోడలు ప్రచారం చేపట్టారు. శుక్రవారం 11 వవార్డులో మాజీ కౌన్సిలర్ ఘంటశాల సావిత్రమ్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరదరాజులరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కుమార్తెలు అనురాధ, అరుణ, కోడలు మీనా అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నేత ఘంటశాల శ్రీనువాసులు, మాజీ కౌన్సిలర్ నూర్జహాన్, టీజేపీ నాయకురాలు బోగా శివకల్యాణి, అవ్వారు రమణ, చీమల రాజశేఖర్ రెడ్డి, సుబ్బారావు,ఆచారి, ఇనయతుల్లా అమీన్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లను రాజకీయ ప్రచారానికి వినియోగించరాదు

నాగరాజుపేట, ఏప్రిల్ 19: కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు చిన్న పిల్లలను, 14 ఏళ్లలోపు పిల్లలను వివిధ రాజకీయ పార్టీల ప్రచారానికి వినియోగించరాదని కడప జిల్లా ఉప కార్మిక కమిషనర్ శ్రీకాంత్ నాయక్ పేర్కొన్నారు. మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ నేతలు పిల్లలను తమ ప్రచారానికి వినియోగించకూడదని కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. కావున పార్టీ నేతలు ఎలక్షన్ ఆదేశాలను అనుసరించాలన్నారు. లేనిచో సెక్షన్ 3(1) ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



రోడ్లిలా... వెళ్లేదెలా...?

- నాలుగు నెలలు దాటినా .. నాలుగు శాతం పనులేనా?
- రూ.26 కోట్ల పనులు ఎప్పటికయ్యేను
- నిధులు లేకే పక్కన పెట్టేశారా
- రాచిన్నాయపల్లె వద్ద సగం రోడ్డుతో అన్నీ సమస్యలే
- ఇదీ జగన్ పాలనతో రోడ్ల దుస్థితి

చెన్నూరు, ఏప్రిల్ 19: జగన్ పాలనలో రోడ్లను గాలికి వదిలేసింది. ఐదేళ్లలో కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంత చాలాచోట్ల గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారాయి. దీనిపై జనంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీనిని గుర్తించిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు కేవలం నాలుగు నెలల ముందు రోడ్ల పనులు చేపట్టింది. అయితే నిధుల్లేక కేవలం నాలుగు శాతం పనులు మాత్రమే చేసి కాంట్రాక్టర్లు చేతు లెత్తేశారు. దీంతో ఉన్నది పోయి... కొత్తదీ రాక జనం మరింత అవస్థలు పడుతున్నారు.

గ్రామీణప్రాంతాలను పట్టణానికి అనుసంధానం చేసి ప్రజలకు మంచి రోడ్డును, వంతెనలను అందించాల్సిన ప్రభుత్వం టెండరు పేరుతో రూ.26 కోట్లు మం జూరు చేయడం జరిగింది. అంత వరకూ బాగానే ఉంది. అయితే పనులు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. అసలు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి. దీంతో నిత్యం ఆ దారిన తిరిగే ప్రజలు అసలు రోడ్డు ఇప్పట్లో పూర్తవుతుందా, ఆ రోడ్డుపై మనం తిరిగే అవకాశం ఉందా అంటూ వ్యంగ్యంగా మాట్లాడుకోవడం జరుగుతుంది.

చెన్నూరు మండలంలోని దేవునికడప ఆర్చి నుంచి గుర్రం పాడు, ముండ్లపల్లె, రామనపల్లె, రాచిన్నాయపల్లె మీదుగా పాలెంపల్లె రోడ్డు హైవే సమీప బైపాస్ వరకు నాలుగునెలల కిందట రూ.26 కోట్ల పనులకు వైసీపీ ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆర్‌అండ్‌బీ పరిధిలోకి వచ్చే ఈ రోడ్డులో అటు ముండ్లపల్లె వద్ద, ఇటు రాచిన్నయపల్లె - పాలెంపల్లె బైపాస్ వద్ద రెండు వంతెనలు పూర్తి కావాలి. అక్కడక్కడా కల్వర్టు వేయాల్సి ఉంది. అయితే కాంట్రాక్టు పొందిన వ్యక్తి ఇప్పటి వరకు రూ.26 కోట్ల పనులకు సంబంధించి 4శాతం పనులు మాత్రమే చేశారు. దేవునికడప ఆర్చి నుంచి ఓబులంపల్లెకు వచ్చే దారిలో టెండరు వేయకముందు సింగిల్‌రోడ్డు ఉండేది. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే ఒకటి ఆగిపోయి దారి ఇవ్వాల్సి వచ్చేది. ఆ దారిని వెడల్పు చేస్తే రవాణా సమస్యలు తప్పేవి. కాంట్రాక్టరు పనులు మొదలుపెట్టి అక్కడ రెండు కల్వర్టులు మాత్రమే పూర్తి చేశారు. రోడ్డు పనులు సైతం మొదలుపెట్టి చేశారు. అలాగే ఓబుళంపల్లె నుంచి ముండ్లపల్లె వచ్చే దారి కూడా సన్నగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఈ గ్రామం దాటిన తరువాత ముండ్లపల్లె వైపు వస్తే చిన్నపాటి వంతెన ఉప్పువంకపై ఉంది. ఇది వర్షాకాలం పొంగిందంటే ఈ చిన్నపాటి వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రవహించేది ఒకటి రెండు రోజులైనా రాకపోకలకు మాత్రం ఇబ్బందే. ఇటు ముండ్లపల్లె ఓబుళంపల్లె వద్ద రాకపోకలు ఉప్పువంక పొంగినప్పుడు ఆగాల్సిందే. ఇక్కడ ఈవంతెన ఎత్తు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ రూ.26 కోట్లలోనే ఈ వంతెన పని కూడా ఉంది. రోడ్డు పనులే పూర్తికాక పోవడంతో ఇక వంతెనలు ఎప్పటికి అవుతాయో ఆ జగనన్నకే తెలియాలని ప్రజలు అంటున్నారు.

రాచిన్నాయపల్లె వద్ద సగం రోడ్డుతో సమస్యలే

రామనపల్లె నుంచి రాచిన్నాయపల్లెకు వచ్చే దారిలో సిమెంటు రోడ్డు సగం మాత్రమే వేశారు. అంటే ఒక వైపు మాత్రమే సగం సిమెంటు రోడ్డు వేసి మరో వైపు మిగిలిన సగం వేయకుండా చాలా కాలం ఆపివేశారు. దీంతో వేసిన సిమెంటు రోడ్డు అడుగుకు పైగా ఎత్తు ఉండడంతో ఇటీవల ప్రమాదాలు జరిగాయి. రాత్రివేళల్లో పలువురు ద్విచక్ర వాహనదారులు ఈ తగ్గుగా ఉన్న రోడ్డులో పడి చేతులు విరుగ్గొట్టుకున్నారు. ఎన్నికల ముందు రోడ్డు అరకొర వేసి తమను ఎందుకు ఎందుకు ఇబ్బందులపాలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా రాచిన్నాయల్లె ఊరు దాటిన తరువాత అటు పాలెంపల్లె వెళ్లే వంతెన వరకు పలు చోట్ల తారురోడ్డులో ఎక్కువ గుంతలు కనిపిస్తున్నాయి. ఇవి కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. నిధులు లేకనే పనులు ఆగాయని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు ఆరోపిస్తున్నారు.

రూ.26 కోట్ల పనులకు సంబంధించి ఆర్‌అండ్‌బీ డీఈ కళ్యాణిని వివరణ కోరగా ఇప్పటికే 5 నుంచి 10 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. రాచిన్నాయపల్లెలో సగం రోడ్డు వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి త్వరగా పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామని.. రెండుమూడురోజుల్లో పనులు చేపడతారని అన్నారు.


పాలెంపల్లె వెళ్లే దారిలో గుంతలమయమైన రోడ్డు


రాచిన్నాయపల్లె వద్ద సగం వేయని సిమెంటు రోడ్డు

అందరం ఏకమై కడపను కాపాడుకుందాం

- మార్పుకోసం సమష్టి కృషి
- వైసీపీ అవినీతిపై రాజీలేని పోరు
- రాబోయేది కూటమి ప్రభుత్వమే
- కడప నియోజకవర్గ మేనిఫెస్టో విడుదల
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి





టీడీపీ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి తదితరులు... సమావేశానికి హాజరైన టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి శ్రేణులు... మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 19: ఇప్పుడు కడపను కా పాడుకోవాల్సిన ఆవస్యకత ఏర్పడింది, మార్పుకోసం సమష్టిగా కృషిచేసే సమయం ఆసన్న మైందని టీడీపీ కడప నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి, జిల్లా అధ్యక్షు డు ఆర్.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. రాబోయేది టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. అందుకే అందరం ఏకమై కులమతాలకు అతీతంగా కడపను కాపాడుకుందామని పిలుపుని చ్చారు. శుక్రవారం కడప నగరం రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో టీడీపీ కడప నియోజకర్గం మేనిపెస్టోను కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి విడు దల చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ టీడీపీ అధినేత చంద్ర బాబునాయుడి ఆదేశాల మేరకు అన్ని వర్గాలను కలుపుకొని విజయం సా ధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. అలాగే సీనియర్ నాయకుల సూచనలను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. వైసీపీ పాలనలో వాక్ స్వాతంత్ర్యం లేదని మాట్లాడే వారిపై కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయ న్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కోల్పోయామని చెప్పారు. నిజం చూడం, నిజం మాట్లాడం, నిజం వినం అనే ధోరణిలో వైసీపీ పాలన ఉందన్నారు.

యువత, రైతుల భవిష్యత్ నాశనం

రాష్ట్రంలో యువత, రైతుల భవిష్యత్తు నాశనమైందని శ్రీనివాసరెడ్డి, మాధవీ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా రెండు దఫాలుగా అంజాద్‌బాషా గెలిచినప్పటికి కడప నియోజకవర్గాన్ని అధ్వానంగా చేశారని ఆరోపించా రు. రోడ్లు, ఇళ్లు, సర్కిళ్లను పగులగొట్టి ఇదే అభివృద్ధి అని చెప్పడం దర్మార్గమ న్నారు. ఇది కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని స్పష్టం చేశారు. తన పద వీకాలంలో లక్షల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. అన్నా క్యాంటి న్‌లను కూల్చి రెస్టారెంట్లు ఏర్పాట్లు చేశారన్నారు. కడప నియోజకవర్గంలో 20 సంవత్సరాల పాటు టీడీపీ గెలవలేదని చెప్పారు. రెండు సార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైసీపీ గెలిచిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి ప్రజలందరు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

మేనిఫెస్టో ఇలా...

కడప నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అనుకూలమై నటువంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని మాధవీరెడ్డి పేర్కొన్నారు. అలాగే ఒక ప్రజా సేవకురాలిగా సేవా చేస్తానని స్పష్టం చేశారు.

నాణ్యమైన కొత్తరోడ్లు...

ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే నియోజకవర్గం వ్యాప్తంగా రోడ్డు సదు పాయం లేని ప్రతి చోటా కొత్తరోడ్లు వేస్తామని, అసౌకర్యంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేస్తామని వారు పేర్కొన్నారు. ఎలాంటి పదవీలేని సమయం లోనే రవీంద్రనగర్‌లో తాము కొత్త బ్రిడ్జి నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. రేపు అధికారంలోకి వస్తే ఖర్చులకు వెనకాడకుండా రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

స్వచ్ఛ కడప.. స్మార్టు కడప...

అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సరిచేస్తాం, కొత్త కాలువలు నిర్మించ డంతో పాటు చెత్త, వ్యర్థ పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటింటికీ చెత్త వాహనాలు వచ్చేలా చేసి ఇంటి నుంచే చెత్త సేకరించేలా చర్యలు చేపడతామన్నారు. నగర వ్యాప్తంగా మహిళలకు ప్రత్యేక టాయిలెట్స్, బాత్‌రూమ్‌లు నిర్మిస్తామన్నారు. పారిశుధ్య వ్యవస్థను పటిష్టపరిచి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా స్వచ్ఛ కడపను సాధిస్తామ న్నారు.

అందరికి అందుబాటులో వైద్యం...

అరకొర సౌకర్యాలు అందుబాటులో లేని డాక్టర్లతో ప్రజలకు పూర్తి సేవలు అందించలేక పోతున్నరిమ్స్ ఆసుపత్రిని పునరుద్ధరించి ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి దీటుగా తయారు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. అవసరమైన అన్ని చోట్ల ప్రాథమిక వైద్యశాలలను ఏర్పాట్లు చేసి కడప ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పేదలకు రూ.5 లక్షల ప్రమాద బీమా...

అనుకోకుండా జరిగే ప్రమాదాల వలన ఇంటి పెద్ద చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కడప నియోజకవర్గ వ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేద కుటుంబాల భవిష్యత్‌కు రక్షణ కల్పిస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంత డబ్బుతో ఐదు లక్షల భీమా చేపించి వారి కుటుంబా లకు ఆర్థిక బద్రత కల్పిస్తామన్నారు.

బుగ్గవంక వాగు పునరుద్ధరణ...

వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బుగ్గవంక వాగును పునరుద్ధరించి వరదల నుంచి ప్రజలకు రక్షణ కల్పిస్తామ న్నారు. వాగు సుందరీకరణకు శ్రీకారం చుట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామన్నారు. వాగు పరివాహక ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన బద్రతా చర్యలు చేపడతామని చెప్పారు. వాగుచుట్టూ వాకర్స్ ట్రాక్, సైకిల్ ట్రాక్, పార్కులు నిర్మిస్తామ న్నారు. అం దులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు వారు కోరుకున్న చోట భూములు కేటాయిస్తామన్నారు.

యువతకు భారీగా ఉద్యోగాల కల్పన

వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగంలో మన రాష్ట్రం దేశంలోనే మెదటి స్థానంలో ఉందని శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి తెలి పారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగం సాధించే వరకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు అందిస్తామన్నారు. కడప నియోజకవర్గం లోని యువతను ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తా మన్నారు. సొంత డబ్బు వెచ్చించి ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామ న్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేసి ఐదేళ్లలో పది వేల మంది స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని తెలి పారు. వ్యాపారాల్లో రాణించాలనునే యువతను ప్రోత్సహించి ఎమ్ఎస్ ఎంఈ మ్యానిఫ్యాక్షర్ యూనిట్లు ఏర్పాట్లు చేయించి పారిశ్రమికవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్పొరేషన్ లోన్‌లు ఇచ్చి యువతకు స్వయం ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు.

వీధి వ్యాపారులకు కొండంత అండ

వ్యాపారులకు ఎటువంటి అడ్డంకులు లేకుండా వ్యాపారం చేసుకునే శాంతి యుత వాతావరణం కల్పిస్తామన్నారు. వీధి వ్యాపారులకు, తోపుడు బండి వ్యాపారుకుల గుర్తింపు కార్డులు ఇచ్చి వారిపై జరుగుతున్న దాడులు అరికడ తామని వారికి నిరంతరం రక్షణగా ఉంటామని చెప్పారు.

ముస్లింలు, క్రిస్టియన్లకు చేయూత

వైసీపీ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే పాలనలో అభివృద్ధికి నోచుకోని క్రిస్టి యన్, ముస్లిం వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. చంద్ర బాబు హయాంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కడప నగరంలో నిర్మించిన హజ్‌హౌస్ ద్వారా మరింత సేవ చే స్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ముస్లింలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ అవసరం అయిన వన రులు కేటాయించడంతో పాటు అన్ని వస్తువులు అందజేస్తామన్నారు. మైనార్టీ బాలికలకు రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

మహిళా దర్బారుతో మహిళలకు అండ

ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యేకు మహిళలు అంటే చిన్నచూపు అని, అందుకే ఎన్టీ ఆర్ మహిళా శిక్షణ సంస్థను నిర్వీర్యం చేశారన్నారు. మళ్లీ దానికి పూర్వ వైభవం తెచ్చి మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇస్తామన్నారు. కడప నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులను గుర్తించి పథకాలు చేర వేస్తామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు తమ దృష్టికి వచ్చేలా ఎప్పటిక ప్పుడు ప్రజా దర్బార్‌తో పాటు మహిళలకు ప్రత్యేకంగా మహిళా దర్బార్ నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

హిందూ దేవాలయాల పరిరక్షణ

తిరుమల-తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి తొలిగడపగా భావించే దేవుని కడప శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంతో సహా నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి గురైన ఇత ర దేవాలయాలను పునరుద్ధరించి వాటికి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. అలాగే బలిజ సంక్షేమ భవన నిర్మాణంతో పాటు అన్ని కులాలు ఆత్మ గౌరవంతో జీవించేల అన్నీ కులసంఘ భవని ర్మాణాలకు కృషి చేస్తామన్నారు.

అసాంఘిక శక్తుల చెరనుంచి కడపకు విముక్తి

గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు తారాస్థాయికి చేరాయని చెప్పారు. సామాన్యుల నుంచి సంపన్నుల వరకు దాడులు ఎక్కువయ్యా యని చెప్పారు. బెదిరింపులు, గూండాయిజం, భూ కాబ్జాలు, ఇసుక, మట్టిదో పిడీ లాంటి చర్యలు పేట్రేగిపోతున్నాయని, నెలనెలా మా మూళ్లు, ఏదైనా ప్రభుత్వం తరపున పనికావాలంటే లంచం పెట్టాల్సిన రోజులు వచ్చాయ న్నారు. వీటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎమ్మెల్యే, అతని కుటుంబ సభ్యులు, అతని అనుచరులు తిన్నదంతా కక్కించి నష్టపోయిన సా మాన్యు లకు న్యాయం చేస్తామన్నారు. యువతను పెడదోవ పట్టిస్తున్న గంజాయి లాంటి మాదకద్రవ్యాలను కడప నుంచి తరిమి కొట్టి అసాంఘిక కార్యాకలా పాలను పూర్తిగా అణచివేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వస్తే సొంత ఖర్చుకైనా వెనుకాడకుండా కడప నగరాన్ని నిరంతరం పర్యవేక్షిస్తా మని, కడప ప్రజలు పూర్తి శాంతియుత వాతావరణంలో జీవించేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం మేనిఫెస్టో బ్రోచర్‌ను ఉమ్మడి అభ్యర్థి మాధ వీరెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు విడుదల చేశారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాధవీరెడ్డి

టీడీపీ విజయానికి సహకరించండి

- కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి



మాధవీరెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న అవ్వ

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 19 : టీడీపీ విజయానికి సహకరిం చాలని ఆ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ మాధవీరెడ్డి పిలుపుని చ్చారు. శుక్రవారం కడప నగరం 50 డివిజన్ దండు కాలనీలో ఎన్ని కల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధి కారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే సూపర్ 6 పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగు తుందన్నారు. కావున అన్ని వర్గాల ప్రజలు ఏకమై కులమతాలకు అతీతంగా కలిసి వచ్చి సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. లేకుంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, నవీన్, రాజు, సుబ్బయ్య, సుధాకర్, రవి, వెంకటేశ్, శ్రీధర్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సెగ రేగుతోంది



- పగటి రాజు ప్రతాపం
- బోసిపోయిన రహదారులు
- బయటకు వచ్చేందుకు భయపడుతున్న జనం



నిర్మానుష్యంగా ఉన్న పులివెందుల పాత ఆర్టీసీ బస్టాండ్ రహదారి

పులివెందుల టౌన్, ఏప్రిల్ 19: పగటి రాజు ప్రతా పం చూపి స్తున్నాడు. పొద్దుపొడిచి బారెడు ఎక్కీఎక్కక ముందే సూరీడు సుర్రుమనిపిస్తున్నాడు. నన్నె త్తి నుంచి అరికాలు వరకు శరీర మంతా చమటలు కక్కిస్తు న్నాడు. మండుటెండలతో ఉక్క పోతకు తోడు వేడిగాలులతో సకలజీవులు విలవిల్లాడి పోతు న్నా యి..ఎండ తీవ్రత వల్ల పులివెందుల మున్సిపాలిటీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. పట్టణంలో బు ధవారం మధ్యాహ్నం 1 గంటకు రికార్డు స్థాయిలో 43.7 డిగ్రీల ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయి. ఇంట్లో ఉక్కపోత, బయట వేడి గాలులతో జనం అల్లాడిపోయారు. వేడిగాలులతో ప్రజలు బయటకు రావాలం టే బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఏడాదికి ఈ వేసవిలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత. ఉదయం నుంచి వాతావరణం వేడెక్కుతూ రావడమే కాకుండా 10:30గంటల నుంచి వడగాల్పులు ప్రారం భమై సా యంత్రం 5 గంటలు దాటినా ఆ గలేదు. అడ పాదడపా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన పుడు ప్రజలు ఇళ్లలోను, దుకాణాల్లోను అవస్థలు పడక తప్పలేదు. వడగాల్పుల కారణంగా పట్టణ ప్రజలు ఇళ్ల లో నుంచి బయటకు రావడానికే సాహసించలేదు. ప్ర జలు దాహం తీర్చుకోవడానికి శీతలపానీయాల దుకాణా ల వైపు వెళ్లారు. బయటకు వచ్చే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండ నుంచి రక్షణ చర్యలు తీసుకోవా లని,అధిక ఉష్ణోగ్రతలకు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

కడప(క్రైం), ఏప్రిల్ 19: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసర మని కడప ఫైర్ స్టేషన్ అధికారి బసివిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కడపలోని ప్రైవేట్ ఆసుపత్రిలోని సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాలను ఎలా నిరోధించాలో వివరించారు.

వేంపల్లెలో: అగ్నిప్రమాదాల పట్ల ప్రజలందరు అప్రమ త్తంగా ఉండాలని వేంపల్లె అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి టి.కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో అగ్నిప్ర మాక కేంద్రం నుంచి ప్రజలకు అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు.

కమలాపురంలో: అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరమని అగ్నిమాపక అధికారి శివశంకర్‌రెడ్డి తెలి పారు. శుక్రవారం కమలాపురంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అక్కడి అధికారులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

హోటల్‌లో అగ్ని ప్రమాదం



హోటల్‌లో మంటలు చెలరేగుతున్న దృశ్యం

కడప(క్రైం), ఏప్రిల్ 19 : కడప నగరంలోని మహారాజ హోటల్‌లో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్ర మాదం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది మంటలను అదు పులోకి తెచ్చారు.వారి వివరాల మేరకు... విద్యుత్ సర్క్యూ ట్‌తో మంటలు వ్యాపించి పేపర్ ప్లేట్స్ కాలిపోయాయని, రూ.10వేల మేరకు ఆస్తి నష్టం జరిగిందని యజమాని ఖలీల్ అహ్మద్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు.

చెడ్డీ గ్యాంగ్ కదలికలపై పోలీసులు అప్రమత్తం

కడప(క్రైం), ఏప్రిల్ 19: జిల్లాలో చెడ్డీగ్యాంగ్ కదలి కలున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బందిని హెచ్చరించారు. ప్రజలు ఎక్కడికైనా ఊర్లకు వేళ్లేటపుడు ఇంట్లో విలువైన బంగారు, వెండి, నగదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచిం చారు. ఎవరైనా అనుమానితులు ఉంటే సమాచారం అందించాలని సూచించారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ ఆర్ఎం

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 19:ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను పరిష్క రించేందుకు ఈనెల 20న సాయంత్రం 4 గంటల నుంచి 5 డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం చేపడుతున్నట్లు ఆర్టీసీ కడప రీజనల్ మేనేజర్ వి.గోపా ల్‌రెడ్డి తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు, ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు, సలహాలను 9959 225848 అనే నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలి యజేయవచ్చని ఆయన కోరారు.

రేపు నగరంలో శ్రీరామ శోభాయాత్ర

కడప (కల్చరల్), ఏప్రిల్ 19: హిందువుల ఐక్యతే జాతీయ సమైక్యతగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 21న అశోక్‌నగర్ రామాలయం నుంచి నగర పురవీధులలో శ్రీరామ శోభాయాత్ర జరగనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. శోభాయాత్ర అప్సరా సర్కిల్, కొత్త బస్టాండు, రాజీవ్ పార్క్, యర్రముక్కపల్లె, కోటిరెడ్డి సర్కిల్, 7 రోడ్స్ సర్కిల్, గోకుల్ సర్కిల్, 1 టౌన్ గాంధీ బొమ్మ సర్కిల్, పోస్టాఫీస్ సర్కిల్ మీదుగా పాతబస్టాండు సమీపం లోని గాలిదేవర ఆంజనేయస్వామి దేవాలయం వరకు సాగనుందన్నారు. శోభాయాత్రలో కోటి శ్రీరామనామ జపంతో చిన్నపిల్లలు బాలరాముడు, బాల సీతమ్మ, వేషధారణతో శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించనున్నారు. కావున యాత్రలో హిందువులందరూ పాల్గొనాలని వారు కోరారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి



టీడీపీ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

వేంపల్లె, ఏప్రిల్ 19: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండల పరిశీల కుడు రఘునాథరెడ్డి అన్నారు. శుక్రవారం వీరన్నగట్టుపల్లెలో ఇంటింటి ప్రజా గళం కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో ఉమ్మ డి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. పులివెందుల అభ్యర్థి బీటెక్ రవిని, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

15 కుటుంబాలు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన రామట్లపల్లె నేతలతో బీటెక్ రవి

లింగాల, ఏప్రిల్ 19: మండలంలోని రామ ట్లపల్లెకు చెందిన 15 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చే రాయి. శుక్రవారం ని యోజకవర్గ టీడీపీ ఎ మ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సమక్షంలో టి.ఈ శ్వర్‌రెడ్డి, ఒంటెద్దు మదన్‌మోహన్‌రెడ్డి, సి.మోహన్, ఒంటెద్దు బాల్‌రెడ్డి, ఒంటెద్దు వేణుగోపాల్‌రెడ్డి, ఒంటెద్దు వెంకట్ ఆంజనేయరెడ్డి, ఎం.కృష్ణయా దవ్, గురునాథ, గురుప్రసాద్‌తో సహా పలు కుటుంబాలు తీర్థం పుచ్చుకు న్నాయి. బీటెక్ రవి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

తాగునీటి కోసం మహిళల నిరసన

వేంపల్లె, ఏప్రిల్ 19: తాగునీరు సక్రమంగా రావడం లేదని పంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు నిరసన తెలిపారు. వేంపల్లె శ్రీరామ్‌నగర్ యానాది కాలనీ వాసులకు కొద్దిరోజులుగా నీరు సక్రమంగా రావడం లేదు. గుట్టపైన ఉండటంతో పైప్రాంతానికి నీరు అందడం లేదని పంచాయతీ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రం అందించారు. ఈ విషయంపై ఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాగు నీటి సమస్య ఉన్న విషయం వాస్తవమేనని రెండు మూడు రోజుల్లో కొత్త బోరు వేయించి నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని గెలిపిద్దాం



పుత్తాకు స్వాగతం పలుకుతున్న మహిళలు

వల్లూరు, ఏప్రిల్ 19: ఆంధ్రప్ర దేశ్ భవిష్యత్తుకు గ్యారంటీ ఇ చ్చే ప్రజా ప్రభుత్వాన్ని గెలి పిద్దామని టీడీపీ ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం మం డల పరిధిలోని కొప్పోలు గ్రా మంలో పుత్తా నరసింహారెడ్డి కు మారుడు పుత్తా కృష్ణచైతన్య రె డ్డి, అల్లుడు యశ్వంత్‌రెడ్డి, యు వ నాయకుడు పుత్తా లక్ష్మీరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జయసుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, లక్ష్మీ రెడ్డి, బాలిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, సునీల్‌కుమార్, సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, కొప్పోలి సర్పంచ్ లక్ష్మీనరసమ్మ, కొండయ్య, సుబ్బలక్ష్మమయ్య, చిన్నన్న, దాసరిగాండ్ల, దండు బ్రదర్స్ పుత్తా అనుచరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: వెల్దుర్తి గ్రామానికి చెందిన 65 కుటుంబాలవారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో బాలగురయ్య ఆధ్వర్యంలో బాల రాజు, గురయ్య, సన్నా, శంకర్, బాలు, నాగార్జున, పోలు, హనుమంతు, శ్రీను, రమణయ్య తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

18వ డివిజన్‌లో టీడీపీలో 30 కుటుంబాలు చేరిక



టీడీపీలో చేరిన వారితో యశ్వంత్‌రెడ్డి తదితరులు

సీకేదిన్నె, ఏప్రిల్ 19: టీడీపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర సింహారెడ్డి అల్లుడు యశ్వంత్‌రెడ్డి తెలి పారు. చింతకొమ్మదిన్నె మండలం కార్పొరేషన్‌లో విలీనమైన 18వ డివి జన్ ప్రొఫెసర్స్ కాలనీలో ఎం.అక్బర్ బాష, నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలవారు శుక్రవారం టీడీపీలో చేరారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి సూపర్-6 పథకాలను వివ రించారు. కార్యక్రమంలో పుత్తా సాయినరసింహారెడ్డి, దివ్యశ్రీ, యశోదమ్మ, రీతమ్మ, డాక్టర్స్‌సెల్ నాయ కులు క్రిష్ణకిశోర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, మోహన్‌బాబు, సుబ్బిరెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, 16, 17, 18 డివి జన్ ఇన్‌చార్జిలు శంకర్, మునీంద్రయాదవ్, సిరాజ్‌బాష, నాగేశ్వరరెడ్డి, చిన్నవీరయ్య, సుబ్బారెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

నందిమండలంలో టీడీపీలో పలువురు చేరిక



పార్టీలో చేరిన వారితో పుత్తా చైతన్యరెడ్డి, లక్ష్మీరెడ్డి

పెండ్లిమర్రి, ఏప్రిల్ 19: మండ లంలోని నందిమండలం గ్రామం లో శుక్రవారం నియోజకవర్గ యువనాయకులు పుత్తా చైతన్య రెడ్డి, పుత్తా లక్ష్మీరెడ్డిల ఆధ్వర్యం లో నందిమండలం బీసీ నాయ కులు పంగా చంద్రశేఖర్, పంగా ధనుంజయ సమక్షంలో 40 కుటుంబాలు వైసీపీని వీడి టీడీ పీలో చేరారు. శుక్రవారం నంది మండలం పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ని ర్వహించారు. అనం తరం పార్టీలో చేరిన వారికి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లా డుతూ ఐదేళ్ల పాలనలో ఎక్కడ అభివృద్ధి జరిగింది లేదని, ఎక్కడ చూసినా ఇసుక, గ్రావెల్ మాఫీ యాలో రాజ్యమేలుతున్నాయన్నారు. టీడీపీ అధ్యక్షుడు గంగిరెడ్డి, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్య దర్శి శ్రీనివాసులరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ కిషోర్‌రెడ్డి, టీడీపీ నేతలు ఆంజనేయులు, మయూర్, అన్నమయ్య, ఈశ్వర్‌రెడ్డి, రఘు, చంద్రాయుడు, బయన్న, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు వేయండి.. అండగా ఉంటాం

చక్రాయపేట, ఏప్రిల్ 19: తెలుగుదేశం పార్టీకి ఓటు వేయండి అండగా ఉంటామని పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి కుమారుడు రామ్‌రెడ్డి కోరారు. శుక్రవారం టీడీపీ మండల ఇన్‌చా ర్జి తాళ్లపల్లె మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సురభి పంచాయతీలోని కోమటిపేట, గాజుల పేట, హరిజనవాడ, రెడ్డివారిపల్లె, ఎస్సీ కాలనీ, బండాయిగారిపల్లె, బాలతిమ్మయ్యగారిపల్లెలో ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం

● బీసీలంతా టీడీపీకి అండగా ఉండాలి ● 37 వవార్డు ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 19 : రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం వీస్తున్నదని, వైసీపీ ఇక ఇంటి బాట పట్టకతప్పదని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 37 వ వార్డు శ్రీరాంనగర్‌లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదరాజులరెడ్డి మాట్లాడుతూ గాంధీరోడ్డుకు పడమరవైపు వున్న వార్డులన్నీ బీసీ వార్డులని బీసీలు మొదటి నుంచి టీడీపీకి ఓటు బ్యాంకుగా వుంటూ వచ్చారన్నారు. జగన్ ఒక్కసారి అవకాశం ఇవ్వమనే మాటలకు వైసీపీని ప్రొద్దుటూరులో రెండు మార్లు గెలిపించారన్నారు. అధికారం ఇచ్చినందుకు బీసీల ఆస్తులకే వైసీపీ నేతలు ఎసరు పెట్టారన్నారు. బీసీల భూములను తక్కువ ధరకు గుంజుకున్నారన్నారు. బీసీలకు టీడీపీ ప్రభుత్వం వస్తే 50 ఏళ్ళకే పించన్ ఇస్తారన్నారు. కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి వారిని ఆర్థికంగా పైకి తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటుందన్నారు. శ్రీరాంనగర్‌లో వరదరాజులరెడ్డికి పెద్దఎత్తున వార్డులో ప్రజలు స్వాగతం పలికారు. అడుగడుగా ఆయనకు జేజేలు పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ ఇన్‌చార్జ్ ఛైర్మన్ వీఎస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి , కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, పబ్బతి నాగరాజు, కురుకుటి ఆంజనేయులు, వద్ది ఓబులేసు ,మార్తల రఘు నాథరెడ్డి, వెంకటరామిరెడ్డి, రాకేశ్‌రెడ్డి, సుబ్రమణ్యం వెంకటరమణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర, బోగా శివ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



37 వవార్డు ప్రచారంలో పాల్గొన్న ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి

వరదరాజులరెడ్డి, కొండారెడ్డి నామినేషన్లు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం ఆర్‌వో కౌసర్ బాను నామినేషన్లు స్వీకరించారు. టీడీపీ పక్షాన నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు నంద్యాల కొండారెడ్డి రెండు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆమేరకు ఆర్‌వో కౌసర్ భానుకు నామినేషన్ పత్రాలు అందజేశారు.

టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాలను స్వయం సమృద్ధిగా మార్చుతాం

టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాలను స్వయం ఆర్థిక సమృద్ధిగా మార్చుతామని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సోములవారిపల్లెలోని 13, 14, 15 వార్డులలో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కనీసం పారిశుధ్య సేవలు అందించే వారికి జీతాలు చెల్లించకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యసేవలు నిలచిపోయాయన్నారు. ఎమ్మెల్యే రాచమల్లును ఓడించి టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డిని, ఎంపీగా భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దేవగుడి వేణుగోపాల్‌రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్‌రెడ్డి, మహ్మద్ గౌస్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతు నాగరాజు బేపారిగౌస్, ఖలీల్, శామీర్, హుస్సేన్‌బాషా, పల్లేటి రాముడు, పెద్దయ్య, ఆరీఫ్, షరీఫ్, ప్రీను ఖాసీం పెద్దన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడండి

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నంద్యాల వరదరాజులరెడ్డి , చదిపిరాళ్ల భూపేశ్ రెడ్డిలను గెలిపించాలని వరద కుమార్తెలు అనురాధ, అరుణ కోడలు మీనా, భూపేశ్ సతీమణి జ్యోతి పిలుపిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక 10 వవార్డులో కూటమి అభ్యర్థులైన వరదరాజులరెడ్డికి, భూపేశ్ రెడ్డికి ఓట్లువేయాలని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి సొంత చిన్నాన్నను చంపినట్లు షర్మిల సునీతలు రోడ్డెక్కి పోరాడుతున్నారన్నారు. అలాంటి హంతకులను మళ్లీ గెలిపిస్తామా అని ప్రశ్నించారు. వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అరాచకాలు భరించిన ప్రజలు అతన్ని ఓడించి నంద్యాల వరదరాజులరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 10 వార్డు ఇన్‌చార్జి నల్లబోతు నాగరాజు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, న్యాయవాది గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పల్లా శంకర్, సుంకర వేణు, సుబ్బారెడ్డి. మాజీ కౌన్సిలర్లు తాటి శ్రీనివాసులు యాదవ్, నూర్జహాన్, టీడీపీ మహిళా అధ్యక్షురాలు బోగాల లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ లో చేరిన వైసీపీనేత పగిడాల దస్తగిరి

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 19 : టీడీపీలోకి వైసీపీ నేతల వలసలు కొనసాగుతునే ఉన్నాయి. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డిని ప్రకటించాక వైసీపీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. వైసీపీ నేతలు ఒత్తిళ్లు పెట్టినా భయపడకుండా కొందరు నేతలు టీడీపీలో చేరుతున్నారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న పగిడాల దస్తగిరి స్వగృహానికి శుక్రవారం నంద్యాల వరదరాజులరెడి వెళ్లి టీడీపీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా పగిడాల దస్తగిరి మాట్లాడుతూ వైసీపీలో కేవలం అధికార ప్రతినిధిగా పదవి ఇచ్చారే గానే ఏనాడు ఆ స్థాయిలో గౌరవం గుర్తింపు వైసీపీ నాయకులు ఇవ్వలేదన్నారు. పార్టీ మారుతానని తెలిసి తమ కులసంఘం నాయకులను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి బెదిరించాడన్నారు. దూదేకుల శ్మశానవాటిక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టుకుంటే దానిని మున్సిపాలిటీ అధికారులతో కూలదోయిస్తానని బెదిరించారన్నారు. తాను వైసీపీ ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడే వాడిని కాదన్నారు. వరదరాజులరెడ్డి వెంట దాదాపు 20 ఏళ్లు నడిచానని తిరిగి సొంతగూటికి వచ్చినట్లయిందన్నారు. మొదటి నుంచి తాము పెద్దాయన కింద ఉండే కొడిపిల్లలమేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఇన్‌చార్జ్ ఛైర్మన్ వీఎస్ ముక్తియార్, సర్పంచ్ శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి



వరదరాజులరెడ్డి పక్షాన నామినేషన్లు దాఖలు చేసిన న్యాయవాది మార్తల సుధాకర్ రెడ్డి తదితరులు



సోములవారి పల్లె 13, 14, 15 వార్డుల ప్రచారంలో వరదరాజులరెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి తదితరులు



10 వార్డులో ప్రచారంలో పాల్గొన్న వరద, భూపేశ్ కుటుంబసభ్యులు

ఎన్డీయే అభ్యర్థులను గెలిపించండి



ఎర్రగుంట్ల, ఏప్రిల్ 19: ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి సతీమణి సి.అరుణ ప్రజలను కోరారు. శుక్రవారం ఎర్రగుంట్లనగరపంచాయతీలోని 11 వార్డులో ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జమ్మలమడుగు ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి సి.భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ,రమాదేవి, సంధ్యారాణి, శ్వేతారెడ్డి, మాధవి,బి.శశికళ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఒక్క సారి అవకాశం ఇవ్వండి'



టీడీపీ పథకాలను వివరిస్తున్న పుట్టా ఆనంద్‌యాదవ్

బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 19: రానున్న సార్వత్రిక ఎన్నికలలో మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే జీవితాంతం సేవ చేస్తామని బ్రహ్మంగారిమఠం మండలం ప్రచార సమన్వయకర్త పుట్టా ఆనంద్‌యాదవ్ ప్రజలకు తెలిపారు. శుక్రవారం బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకలకుంట, బాగాది పల్లె, చీకటివారిపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ మాలేపాటి సుబ్బారావు, ముదుమాల పోలిరెడ్డి, మల్లె బాలకిష్ట, గుజ్జురామాంజ నేయులు, వెంకటేష్ నాయుడు, భూతప్ప నాయడు, పొడపాటి వెంకటేశ్వర నాయుడు, పెరుగు వీరయ్య, పెరుగు నాగేష్, సుధాకర్‌చిలమలనారాయణ, చిలమల నాగయ్య, ఓబయ్య, కొండా ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, ఏప్రిల్ 19: జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో టీడీపీ పార్లమెంటు అభ్యర్థి భూపేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి భారీ ర్యాలీతో ప్రచారం చేశారు. ముందుగా పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద నుంచి ప్రారంభమైంది. అక్కడి నుంచి కన్నెలూరు మోటు, ఆర్టీసీ బస్టాండు, పాత బస్టాండు, తాడిపత్రి రోడ్డు, మార్కెట్‌వీధి, పెద్దపసుపుల మోటు, సంజాముల మోటు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ముద్దనూరు రోడ్డులోని నీళ్ల ట్యాంకు వద్ద ప్రచారం ముగిసింది. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సైకిల్, కమలం గుర్తులకు ఓటు వేసి గెలిపించండి

● మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

జమ్మలమడుగు, ఏప్రిల్ 19: జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామ పంచాయతీ పరిధిలో రాజీవ్‌కాలనీలో శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్-6 పథకాలకు సంబంధించి కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. రానున్న ఎన్నికల్లో జమ్మలమడుగు ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డికి కమలం గుర్తుపై, కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

కొండాపురం, ఏప్రిల్ 19: మండలంలోని ముచ్చుమర్రి,వెంకయ్య కాలువ,లావనూరు గ్రామాలలో ఎన్డీయే కూటమి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయ ణరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం ఎన్డీయే కూటమిలో చేరారు.ఈ సందర్భంగా ఆదినారా యణరెడ్డి, భూపేశ్ కండువాలు కప్పి వారిని ఆహ్వానిం చారు. ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చామల రామిరెడ్డి, లక్ష్మీరెడ్డి,బాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, రాజు తదితర కుటుంబాలు, వెంకయ్య కాలువ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు నారాయణ, సోమశేఖర్ నాయుడు,దూదిరాముడు తదితర కుటుంబాలు,లావనూరు గ్రామానికి చెందిన మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మెన్ వైవీ.నారాయణరెడ్డి ఆయన అనుచరులు ఎన్డీయే కూటమి లో చేరారు .లావనూరులో జరిగిన కార్యక్రమంలో పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్‌రవి) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఇన్‌చార్జిశివనారాయణరెడ్డి, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజీపేట..: ఆరుగాలం కష్టపడే రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తానని మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సుంకేసులలో గంగిరెడ్డి క్రిష్ణచైతన్యరెడ్డి, రామమోహన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, గంగిరెడ్డి, సుబ్బిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నారెడ్డి, అమర్, అనుచర వర్గం టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే రావులపల్లెలో ఐటీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీవీ మహేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పత్తూరు చిన్న ఓబన్న, వారి అనుచర వర్గం పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో 20 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త వెంకటస్వామి, కిశోర్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, క్రిష్టారెడ్డి, వెంకటస్వామిరెడ్డి, ఓబుళరెడ్డి, నాగిరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మండల నాయకులు చంద్ర ఓబుళరెడ్డి, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, జానకీరాం, రామానాయుడు, గోవిందు సుబ్బయ్య, వీరయ్య, సుబ్బయ్య, బాలకొండారెడ్డి, నాగశివారెడ్డి, హరినాథరెడ్డి, ఆదినారాయణరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు..: మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అనుచరులైన పలువురు శుక్రవారం టీడీపీలోకి చేరారు. కొండపల్లి హరి, ఇనకొల్లే అమర్నాథరెడ్డి, భూపాలం సతీష్, శ్రావణ్ తదితరులు ప్రొద్దుటూరులోని టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ నివాసానికి చేరుకొని ఆయన చేత కండువా కప్పుకుని టీడీపీకి మద్దతు పలికారు.

పలువురు ముస్లింలు చేరిక..: పట్టణంలో వైసీపీకి చెందిన పలువురు ముస్లిం నాయకులు శుక్రవారం టీడీపీలో చేరారు. 6వ వార్డుకు చెందిన జాకీర్, షరీఫ్, 13వ వార్డుకు చెందిన షబ్బీర్ వారి అనుచరులు పలువురు పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలోకి చేరారారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, నాయకులు ఏపీ రవీంద్ర, మధు, బీపీ సుధాకర్ తది తరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని అరుందతి నగర్‌లో శుక్రవారం టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సైకిల్ గుర్తుకు ఓటేయాలంటూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.





కొండాపురంలో ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి సమక్షంలో కూటమిలో చేరిన దృశ్యం, పుట్టా సమక్షంలో పార్టీలో చేరిన సుంకేసుల గ్రామస్థులు

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా: రోశన్న

పోరుమామిళ్ళ ఏప్రిల్ 19: ఒక్కసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బద్వేల్ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. శుక్రవారం ఆయన పోరుమామిళ్ళలోని బంగ్లా రోడ్డు, శ్రీనివాసనగర్, 53వ పోలింగ్ బూత్‌లోని ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ, ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ , బీజేపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

జమ్మలమడుగు, ఏప్రిల్ 19: జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రెండోరోజు శుక్రవారం నాలుగు నామినేషన్లు వేశారు. జమ్మలమడుగు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. మొదట బీజేపీ అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి తరుపున బీజేపీ కిసాన్‌మోర్చ నాయకులు చదిపిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి రెండో సెట్ నామినేషన్ వేశారు. అలాగే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మూలె సుధీర్‌రెడ్డి తరుపున ఒక సెట్ నామినేషన్ ఆయన వర్గీయులు వేశారు. అలాగే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మూలె సుధీర్‌రెడ్డి భార్య మూలె క్రాంతిప్రియ ఒక సెట్ నామినేషన్ వేశారు.జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ తరుపున మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన కాటా రామదాసు నామినేషన్ వేశారు. డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రొద్దుటూరు అసెంబ్లీకి నాలుగు నామినేషన్లు...

ప్రొద్దుటూరు ఏప్రిల్ 19 : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రొద్దుటూరు లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ రెండో రోజు సజావుగా సాగింది. శుక్ర వారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆర్‌వో కౌసర్ బాను నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. టీడీపీ పక్షాన నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు కొండారెడ్డి పక్షాన రెండు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆమేరకు ఆర్‌వో కౌసర్ భానుకు నామినేషన్ పత్రాలు అంద జేశారు.స్వతంత్ర అభ్యర్థిగా బొల్లవరం వెంకట ప్రసాద్, భరోసా పార్టీ తరుపున చంతల శోభన్ బాబు నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటికి ప్రొద్దుటూరు అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఐదుగురు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్‌వో తెలిపారు.

కూటమి అభ్యర్థి ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జ రోశన్న

బి కోడూరు ఏప్రిల్ 19 : మండల పరిధిలోని పాయల కుంట్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, గోడి రమణారెడ్డి, శేషారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి, రామ్‌మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పరిటాల వెంకటసుబ్బయ్య, బాలిరెడ్డి, కృష్ణయ్య, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో వైసీపీకి బుద్ధిచెప్పాలి : రితీశ్‌రెడ్డి



బద్వేలుటౌన్, ఏప్రిల్ 19: : వైసీపీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు తోనే బుద్ధిచెప్పాలని బద్వేలు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డి, బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జి బొమ్మన సుబ్బ రాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్ర వారం మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌లో ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు బసివి రమేష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, అరుణ్‌కుమార్, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, సుధీర్, ప్రసాద్‌రెడ్డి,మాచుపల్లె లక్ష్మీదేవి, షరీఫ్, బుజ్జి పాల్గొన్నారు.